షైనింగ్ స్టార్ డైమెండ్సు
(రిజిస్టర్డు)
కనీసం:

పెద్దవి	100 స్టోనులకు	రు. 23
2½. 3 4	.. ..	.. 18
5 6 7	.. ..	.. 16
8 9 10	.. ..	.. 13
11. 50	.. ..	.. 11

ప్రియులకు ప్రత్యేకముగా చేయబడినవి.
కా. ఆదిగిరి మనవారక్ కెట్టి అండ్ కో,
షరాఫు వ్యాపారం, తిరుచినాపల్లి.

ఆంధ్రపత్రిక.

SOOTHING & REFRESHING Kalapi BORATED TALCUM POWDER
KALAPI INDUSTRIES, BOMBAY 2

The Andhra Patrika, Madras. } Regd. No. 1118. Vol 32. THURSDAY. 25th October, 1945. No. 171. వెల ఒకఅణా. { Founder : K. Nageswara Rao.

లక్షల యెకరాల వరిపంట నాశనమైంది

కాకినాడతాలూకాలో 25 మంది మరణం

సర్కారుజిల్లాల్లో దుర్భరక్షామం రాగలసూచనలు

కోస్తాప్రాంతంలో తుపాన్‌నష్టం గురించి మరికొన్ని వివరాలు

తుపాన్‌బాధితులకు విరివిగాసహాయంచేయండి

ఆంధ్రనాయకుల విజ్ఞప్తి

బందరు దుస్థితి

కా. పూ. మల్లిఖార్జునుడిగారి ప్రకటన

బందరు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కాశీనాథుని పూర్ణ ఘల్లికార్జునుడుగారు ఇలా తెలియజేస్తున్నారు:

17 వ తేదీ రాత్రి, 18 వ తేదీ అపరాహ్ణం బందరు పట్టణంలోనూ, ఆపరిసరాలలోనూ భయంకరమైన తుపాను చెలరేగింది. ఎంత బలంగా కట్టిన దైనప్పటికీ ఒక్క ఇల్లుకూడా దెబ్బ తినకుండా వుండలేదు. వేలకొద్దీ పూరి గుడిసెలు పూర్తిగా నాశనమై పోయినవి. అనేక మంది నిలవ నీడలేక అల్లాడుతున్నారు. పనివాళ్ల పనిముట్లు, పేదవారి గృహోపకరణాలు, బెస్తవాండ్లసామగ్రి, పూర్తిగా నష్టపడడమే, మరమ్మతుకు వీల్లేకుండా దెబ్బ తినడమే సంభవించింది. అనేక పాడిపశువులు నశించినవి. విద్యుద్దీపాలు వెలగడంలేదు. తాగడానికి మంచినీరు లేదు. టెలిగ్రాఫ్ తీగెలు తెగిపోయినవి. రాకపోక సౌకర్యాలు లేవు.

పట్టణంలో 15 వ వంతును పరిశీలించగా 350 పూరిగుడిసెలు పూర్తిగా నాశనమైనట్లు తేలింది. నష్టం ఎంత సంభవించిందీ ధనరూపంలో సరిగా అంచనావేయడానికి వీల్లేకపోతున్నది. ఈ నష్టం తప్పక అనేకలక్షలరూపాయలువుంటుంది. జిల్లాకలెక్టర్, మునిసిపల్ చైర్మను, కొందరు వ్యాపారస్థులు, తదితర ప్రజాసేవా తత్పరులు పేదవారికి ఉచిత భోజనఏర్పాట్లు చేసినందుకు అభినందనీయులు.

నష్టపడిన భాగాన్ని పునర్నిర్మించడమనే బ్రహ్మాండమైన కార్యక్రమం ఇక సాగవలసివున్నది. ఇందుకుపౌరసహకారం అవసరం. పీడితప్రజల సహాయార్థం కార్యక్రమాన్ని తక్షణమే ప్రారంభించాలి. బందరులో ఇందుకు ఒకకమిటీ ఏర్పాటవుతున్నది.

రెమిషన్ ఇవ్వాలి

ఆంధ్రరాష్ట్ర రైతు కాంగ్రెస్ సంఘాధ్యక్షులు గొట్రపాటి వెంకట సుబ్బయ్యగారు ఇలా తెలుపుతున్నారు: ఈ 17, 18 తేదీలలో ఆంధ్ర జిల్లాలకు అపారమైన నష్టం కలిగింది. ఇళ్లు పడిపోయినవి. బీదలయిళ్లు సర్వనాశనమైనవి. తిండికి గింజలులేక బీద సాదలు అల్లాడుచున్నారు. మెట్ట ప్రాంతాల్లో పైర్లు సర్వనాశనమైనవి. పశువులు సాలిళ్లక్రింద పడి చచ్చినవి. మిర్చి, కంది, ఉల్లి వగైరా పైరులు పోయినవి. రెండు మాసాలకు గానీ పశువులకు మేతంటూ దొరకదు. నారింజ, మామిడి వగైరా తోటలు నాశనమైనవి. పల్లె ప్రజలకు కావలసిన సహాయం సర్కారు వెంటనే చెయ్యాలి. నష్టపడిన ప్రాంతాలకు శిస్తు రిమిషన్ ఇవ్వాలి. జమీందారీ ప్రాంతంలో కూడా రిమిషన్ ఇప్పించాలి. విత్తనాలు సప్లయి చేయాలి.

గుంటూరు, అక్టోబరు 21: నేడుదయం నేను రేపల్లె నుంచి గుంటూరుకు ప్రయాణం చేశాను. మురుగుకాల్వలన్నియు పొంగి ప్రవహిస్తున్నయి. వరిపొలము లన్నియు నీటిలో మునిగిపోయినయి. పెన్నమద్రాసు స్టేషనుకద్ద రైల్వేలైనుకు ఉత్తరంగా పొలాలన్నియు పెద్ద నెరువులాగున కన్పించుచున్నాయి. అవంత ఒక్కటే పెద్ద జలాశయం. కొమ్మమూరు కాల్వకు పశ్చిమంగా ఉన్న భూములు సంగం జాగర్లమూడి స్టేషను వరకు అనేక అడుగుల లోతు నీటిలో మునిగియున్నవి. సంగం జాగర్లమూడి గ్రామంలో కలిగిన పంటనష్టము నూత్రమేయా 8 లక్షలవరకు లెక్కతేలుచున్నది.

వేజండ్లకును గుంటూరుకున్ను మధ్యనున్న మెరక పొలాల పైరులన్నీ నష్టమైనాయి. పొగాకు నాటుటకు పదును చేయబడిన పొలాలు పాడైనవి. అవి బాగా ఆరిన తర్వాత మరొకసారి తిరిగి దున్నవలెను. ఈసారి రైతులు ఆ పొలాలలో పైరుచేయుటకు మరొక విధమగు విత్తనం కావాలి. వర్జీనియా పొగాకు నారుమళ్లు నాలావరకుపాడైపోయినవి.

నేనున్నూ, నేతినంకటవలపతిరావుగారున్నూ కలెక్టరు ఖాన్ సాహెబు మొహిద్దీన్ గారిదగ్గర నిన్న సాయంకాలము మాట్లాడితిమి. జనుప్లు తాటాకుల ఇల్లు మున్నగు కుటీర నిర్మాణ సామగ్రులను పేదజనులకు ఉచితంగా సప్లయి చేయించవలసినదని చెప్పితిమి. విరిగిపడిన చెట్లను పేదజనులకు యిప్పించవలెనని చెప్పితిమి. సహాయమును పొందతగినవారికి విత్తనములను వ్యవసాయశాఖ

(2 పేజీ చూడుడు)

ఆంధ్రకేసరి పర్యటన కార్యక్రమము

మదరాసు, అక్టోబరు 23: ఆంధ్ర రాష్ట్రీయ కాంగ్రెస్ సంఘాధ్యక్షులు శ్రీ టంగుటూరు ప్రకాశంగారు, త్రియశులు తెన్నేటి విశ్వనాథం, భవానీ ప్రసాద్ గారలతో సహా అక్టోబరు 25 తేదీన కలకత్తా మెయిలులో తెనాలికి బయలుదేరి వెళ్ళెదరు. అక్టోబరు 26 తేదీ ఉదయము తెనాలిచేరి, ఆనాటి మధ్యాహ్నము గుంటూరు వెళ్లెదరు. ఆ రాత్రి గుంటూరులో విశ్రమించి అక్టోబరు 27 తేదీన రైలులో బెజవాడకు బయలుదేరి వెళ్లెదరు. అక్టోబరు 28 తేదీన బెజవాడ నుండి బయలుదేరి గుడివాడ, బందరు వెళ్లెదరు. అక్టోబరు 29 తేదీ ఉదయము వుయ్యూరు చూచుకొని ఆనాటి రాత్రి బెజవాడ తిరిగి వెళ్లెదరు. అక్టోబరు 30 తేదీ ఉదయము బెజవాడనుండి బయలుదేరి కాకినాడ తత్పరిసర ప్రాంతములలో 31 తేదీ సాయంకాలము వరకు పర్యటించెదరు. నవంబరు 1 తేదీన రాజమహేంద్రవరమునకు బయలుదేరి వెళ్లెదరు.

యు. ప్రె.

'ఆంధ్రపత్రిక' విలేఖరుల నివేదికలు

కాకినాడ, అక్టోబరు 22: తుపాన్ దెబ్బనుంచి ప్రజలు ఇప్పుడిప్పుడే కొంచెం తెప్పరిల్లుకుంటున్నారు. నష్టం నుంచి పూర్తిగా కోలుకోవడానికి ఎంతకాలం పడుతుందో ఎవ్వరూ చెప్పలేరు. నష్టం వివరాలను సేకరించడం కూడా సాధ్యం గాకుండా ఉంది. మారు మూలల, అనాగలు ఎందరో కొట్టుకుపోయి ఉండవచ్చు. జననష్టం సరిగ్గా అంచనా వేయడం కష్టం. ఇక ఆస్తి విషయంలో ఎంతపోయింది అని విచారించడం కంటే, ఎంత మిగిలి ఉంది అని లెక్కవేయడం సులువైన పనిగా కన్పిస్తుంది.

ఈ ప్రాంతాల షుమారు 12 వేల ఎకరాలు భూమి నిరర్థకమయింది. ఉప్పెన ఫలితంగా ఈ భూమి యావత్తూ చవుడుజేసి పోతుందేమో అనే భయం రోజు రోజుకూ ఎక్కువవుతూ ఉంది. ముందు సంగతి ఎలా ఉన్నా ఈ ఏటికి ఈ పన్నెండు వేల ఎకరాల పంటా నాశనమైనట్లే. బాగా పండేభూమి ఇది. అంచేత దాదాపు 1,60,000 బస్తాల ధాన్యం దక్కకుండా పోయిందని అంచనా వేస్తున్నారు.

అసలు ఉప్పెన వస్తున్న దృశ్యం చూస్తే సముద్రం దురాక్రమణ మెరుపు యుద్ధం పద్ధతిని ప్రారంభించిందా అనిపించక తప్పదు. 17 వ తేదీ రాత్రి పన్నెండు గుండు ఎత్తున బ్రహ్మాండ వేగంతో ఈ ప్రాంతాల సముద్ర కెరటాలు అయిదు మైళ్లు వచ్చినవి. పడవల గ్రామమువరకూ ఈ ఉప్పెన వ్యాపించింది. ఫక్తు ఈ ఉప్పెనవల్లనే ఎనిమిదివేల ఎకరాలులోని పంట తుడిచిపెట్టుకుపోయింది. గడ్డివాములు జలవిహారమునకు బయల్దేరినవి. పశుగ్రాసము నమూనాకైనా లేదు. వ్యవసాయ సామగ్రి దగ్గర్నుంచి కొట్టుకుపోయినవి.

పల్లెవాళ్లు, పాటకజనం ఉంటున్న గుడిసెలు రెండువేలు కొట్టుకుపోయినవి. నష్టమునకు తగ్గట్టుగా అధికారవర్గాలు సహాయంచేస్తున్నట్లు కన్పించదు. క్రించటి నాలుగు రోజులనుంచి బీదజనానికి పౌర ప్రముఖులే తిండి ఏర్పాట్లుచేస్తున్నారు.

స్థానిక రిలీఫుకమిటీవారు సమావేశమై నష్టం అంచనానుపరిగ్గాతయారుచేయుటకు వెంటనే సిబ్బందిని ఏర్పాటు చేయాలనీ, వీలైన తొందరలో రెండవ పంటకు నీరు సప్లయి చేయించవలసిందనీ ప్రభుత్వమును కోరుతూ తీర్మానాలు చేసిరి.

కత్తులను నూరి యుంచుకొనుడు

రష్యన్ సైనికులకు రెడ్‌స్టార్ ఉద్బోధ

మాస్కో, అక్టోబరు 23: రష్యా సైనికులు తమ కత్తులను నూరియుంచుకొనవలెనని ఉద్బోధించుచు సంపాదకీయ వ్యాసము నొకదానిని సైన్యం పత్రిక రెడ్‌స్టార్ నేడు వ్రాయుచున్నది. 'యుద్ధం ముగిసినది. ఐనప్పటికి యుద్ధపరికరములను తయారుగా నుంచుకొను విషయమై తక్కువశ్రద్ధవహించుటెంతమాత్రము పనికిరాదు. పైగా శాంతి యేర్పడియున్న ఈ సమయమునే తమ ఆయుధములను ఆదర్శప్రాయమైన స్థితిలో నుంచుకొను అవకాశములు సైనికులకు, నావికులకు, ఆఫీసర్లకు, ఆఫీసర్లకు వుండును' అని పత్రిక సంపాదకీయములో వ్రాసెను. (అమెరికన్ అ. ప్రె)

తుపానునిధికి తోడ్పడండి

మొన్నటి తుపానువల్ల గుంటూరు, కృష్ణా, ఉభయ గోదావరి విశాఖజిల్లాలకు కలిగిన నష్టం మీకు తెలుసు.

వేలకొలదీ ప్రజ తిన తిండి నిలన నీడా లేక అల్లాడుతున్నారు. వారికి మీ సహాయం అవసరం. మీ శక్తికొద్దీ విరాళమిచ్చి, మీ ధర్మం నిర్వర్తించండి.

భా. జా. సేనకు చెందినవారి విచారణ వాయిదా వేయాలి

ముద్దాయిలతరఫు వకీళ్ల కోరిక

వివిధదేశాలనుంచి సాక్షులు రావడానికి సౌకర్యాలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 23: నవంబర్ 5-వ తేదీన భారత జాతీయసేనకు చెందిన వారి విచారణ ప్రారంభమైనప్పుడు ముద్దాయిల తరఫు వకీళ్లు సదరు విచారణను వాయిదా వేయవలసిందిగా కోరతారని తెలుస్తున్నది.

సాక్షులందరితో సంప్రతించి, కేసుకు సంబంధించిన విషయాలన్నిటినీ సేకరించడానికీ, సమకూరిన సమాచారాన్నంతటిని ఒక క్రమాన ఏర్పరచుకోవడానికీ తగినంత వ్యవధి లేదని చెప్పే, వారు వాయిదా కోరతారట.

కాంగ్రెస్‌వారు ఏర్పరచిన డిఫెన్సు కమిటీ వారు ఈ మాసం ప్రారంభంలో ఇక్కడ సమావేశమైనారు. తమ తేవిధంగా వాదించాలో అప్పుడే వారు స్థూలంగా నిర్ణయించుకున్నారు. ఐతే వివరాలు సరిదిద్దుకోవడం పెద్దసమస్య అని వారు అభిప్రాయపడ్డారు. విచారణకు ఇక 12 రోజులే ఉంది. సాక్ష్యం సంపాయించడం దానిని సరిదిద్దుకోవడం, తా మేవిధంగా వాదించాలో వివరంగా నిర్ణయించుకోవడం ఇంతపనికి ఈ వ్యవధి చాలా తక్కువని వారు అ. ప్రె. విలేఖరితో అన్నారు.

అధికారుల నిరాకరణ

విచారణ వాయిదా వేయవలసిందని అధికారులను లోగడే కోరారు. కాని ఏర్పాట్లు చాలా భాగం జరిగినందున విచారణతేదీమార్చడం సాధ్యంకాదని అధికారులు తెలిపారు. అనుకున్న తేదీన విచారణ ప్రారంభంఅయినా కొద్దికాలం వాయిదా వేయడానికి అభ్యంతరంలేదని డిఫెన్సుకమిటీవారి వాదం.

క్రొత్తప్రభుత్వం ఏర్పడేవరకూ వాయిదావేయాలి

ముద్దాయిలతరఫు వకీళ్ళు కోరేది అట్లా ఉంటే, డిఫెన్సు కమిటీవారు ఒకటి కోరారు. రాజకీయకారణాలు చెప్పి, రాష్ట్రాలలోనూ, కేంద్రంలోనూ కొత్త.

2-వ పేజీ చూడుడు

"ఢిల్లీకోట మీద జాతీయ పతాకం ఎగురనున్నది"

పరిస్థితుల కనుగుణంగా ప్రవర్తించమని సంస్థానాధీశులకు నెహ్రూ హెచ్చరిక.

జయపూర్, అక్టోబరు 23: "ఢిల్లీ ఎర్రకోటమీద భారతజాతీయపతాక ఎగురనున్నది. ఈ మహాసంఘటన సంస్థానాలతోసహా దేశమంతంటా మార్పు తీసుకొనిరాగలదు" అని అఖిలభారత సంస్థాన ప్రజాసంఘము గతరాత్రి జరిపిన మహాసమావేశంలో అధ్యక్షుడైన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఉద్ఘాటించాడు.

సంస్థానప్రజల ఉద్యమంగూర్చి ప్రస్తావిస్తూ పండిట్ నెహ్రూ ఇలా అన్నాడు: "సంస్థానప్రజ లడుగుతున్నది, ప్రజాబాహ్యమైన ప్రభుత్వము. సంస్థానాధిపతులు పరిపాలనాధికారాన్ని ప్రజాప్రతినిధులను వప్పగించినట్లయితే తాము అధిపతులకు నెట్టివేయ అవసరముండదని ప్రజలు తెలియజేస్తున్నారు. ముందుముందు చిన్నచిన్న సంస్థానాలు విడివిడిగా స్వతంత్రవ్యక్తులుగా వ్యవహరించడానికి వీలుండదు. ఈ చిన్న సంస్థానాలన్నీ పరస్పరము సహకరించుకొని పెద్ద సంస్థానాలుగానైనా ఏర్పడాలి. లేదా పొరుగురాష్ట్రాల్లో లీనమైనా కావాలి. ఈపద్ధతి నవలంబిస్తేనే కాని, సంస్థానాలకు రాష్ట్రాలతో సమమైన హోదా లభించదు.

కాలం మారిపోతోంది. ఈ మార్పు యొక్క తాత్పర్యాన్ని గమనించవలసినదని తీర్మానాలలోనూ ఉపన్యాసాలలోనూ సంస్థానాధిపతులకు తెలియజేశారు. బ్రిటిష్‌ప్రభుత్వంతో మేం చేసుకొన్న సంగతులు, ఒప్పందాలు, సనద్‌లు చూసుకోండని వారు జవాబు చెప్పారు. ఇప్పటిపరిస్థితులలో మారిపోయిన ఎవ్వన్నో సూటుబూటుధైర్యాలకిందట చేసుకొన్న ఈ ఒప్పందాలకు సంగతులకు విలువ ఏముంది?

వీటికి ఒకవేళ విలువ ఉండవచ్చునా, మనము ఎటువంటి విషయాలనూ కూడా ప్రజా హక్కులకు అడ్డురానీయకూడదు. వెనుక సంస్థానాధిపతులు రాజకీయ వాతావరణంలో కలుగుతున్న మార్పులను మనస్సుకు పట్టించుకొనైనా పట్టించుకొనే వారుకారు; వెనుకటిలాగా కాక ఇప్పుడీ విషయంలో తాము జ్ఞానవహిస్తున్నామంటున్నారు. అయినప్పటికీ, నిజంగా పనికి దిగాలిసొచ్చేసరికి వారు సవరంజపేస్తున్నారు. నా ఈ ఆఖరి హెచ్చరికను విని తదనుగుణంగా సంస్థానాధిపతులకిచ్చే అంత్య అవకాశము. ఈశ్వరి భారతదేశము సంపూర్ణ స్వాతంత్ర్యము సాధించి తీరుతుంది. దీంట్లో అనుమానంలేదు. ఢిల్లీ ఎర్రకోటమీదకూడా భారతజాతీయ పతాక ఎగురబోతోంది. కాబట్టి, ఇతరుల బలాత్కారం మీదటకంటే తమంతట తామే సంస్థానాధిపతులు అవసరమైన మార్పులన్నీ ప్రవేశపెడితే బాగుంటుంది."

సంస్థాన ప్రజోద్యమానికీ కాంగ్రెసుకీ ఉండవలసిన సంబంధం విషయమై కాంగ్రెసు నాయకులు తీవ్రంగా ఆలోచిస్తున్నారనీ, ఈ విషయమై ఒకవిధానం నిర్ణయించిన తరువాత ఆ విధానానికి సరిపడేట్లుగా కాంగ్రెసుచట్టం సవరించబడవచ్చుననీ పండిట్ నెహ్రూ చెల్లడించాడు. రాజ్యాంగ పరిషత్తులో ఆధిపత్యపు లతో ప్రయోజనమేమీ ఉండదనీ, "సంస్థాన ప్రజాప్రతినిధులకు స్థానంలేనిదే రాజ్యాంగ పరిషత్తు స్వీకార యోగ్యం కాదనీ నెహ్రూ అన్నాడు.

జావా స్వాతంత్ర్యపోరాటం మిత్రరాజ్యాలకు అగ్నిపరీక్ష

పండిత జవహర్‌లాల్ నెహ్రూ ఉద్ఘాటన

అజ్మీరు, అక్టోబరు 23: 'స్వాతంత్ర్యం, ప్రజాస్వామికం, ఫ్రిస్కో-చార్టర్ అని ఏవేవో కబుర్లు చెబుతూనే, జావాలో స్వాతంత్ర్యోద్యమాన్ని పశుబలం ఉపయోగించి అణచివేయబూనడం విరోధం కలిగించే సంగతి' అని పండిత జవహర్‌లాల్ నెహ్రూ అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరితో ప్రసంగిస్తూ అన్నాడు.

'జావాలో స్వాతంత్ర్యపోరాటం రోజురోజుకూ ప్రజ్వలిస్తోంది. మిత్రరాజ్యాలు ముఖ్యంగా బ్రిటను అమెరికాల విధానానికి ఈ పోరాటం అగ్నిపరీక్షగా పరిణమిల్లుతోంది. ఈ పరిస్థితిని దచ్చిబలగాలు ఎదుర్కొనలేక పోయినాయని స్పష్టమౌతున్నది. అందుచేతనే బ్రిటిషు బలగాలు వాటికిఅసరాలపుతున్నాయి. ఇంతకంటె విచిత్రమైన విశేషం ఏమిటంటే. ఇండొనీషియన్లపై జపాను బలగాలను ఉపయోగించడం.' అని కూడా పండిత నెహ్రూ అన్నాడు.

ఈ పోరాటం విషయంలో ఆసియా ఖండమంతా అత్యంత ఆసక్తిని కనపరచడం సహజం. ఈ పోరాటం పర్యవసానాలు చాలా ప్రధానమైనవిగా ఉంటాయి, కబుర్లూ, వార్తలూ ఏమో చాటుతున్నప్పటికీ, యుద్ధం అయిపోయిన తర్వాత కూడా శాంతి, స్వేచ్ఛ అనేవి లేవని భారతదేశానికీ, ఆసియాలోని ఇతరదేశాలకీ ఈ పోరాటం బాహాటంగా చాటుతున్నది. ఇందువల విద్వేషం ప్రబలుతవడం, జాతి జైత్రమవ్యాలు విజృంభించి ఖండాలకూ ఖండాలకూ పెద్ద ఎత్తున పోరాటాలు సంభవించడం జరుగుతాయి.

ప్రపంచంలోని అన్ని రాజ్యాలవారూ తమ ప్రభుత్వాన్ని సమర్థించాలనీ, శాంతి సమావేశంలో తమకు ప్రాతినిధ్యం ఇవ్వాలనీ ఇండొనీషియా రిపబ్లిక్ ప్రభుత్వం కోరిన కోరిక చాలా సమంజసమైనది. యుద్ధనౌకీల యోగక్షేమాలు విచారించడం, జపానీయులను నిరాయుధం చేయడం ఇదే మిత్రసేనలు చేయవలసిన పని.

డాక్టర్ సోకర్నో జాడ తెలిసింది

ఇండొనీషియా జాతీయోద్యమ నాయకుడు డాక్టర్ సోకర్నో ఎక్కడఉన్నదీ ఇప్పటికీ తెలియలేదు. ఆయన జావా పశ్చిమ భాగంలో సంచారంచేసి రాజధానికి తిరిగి వచ్చాడని మెల్బోర్న్ రేడియోలో చెప్పారు. జావా పశ్చిమ భాగంలోని జాతీయవాదులలో అతి వాదులను తన పక్షానికి తిప్పుకోగలిగినట్లే తాను విశ్వసిస్తున్నట్లు డాక్టర్ సోకర్నో అన్నాడట. జావా పూర్వభాగంలోనూ, మధ్య భాగంలోనూ కూడా సంచారం చేయ తలుస్తున్నట్లు కూడా ఆయన అన్నాడట.

పా॥ గో॥ జిల్లాలో పశు, జన నష్టములు

అయిదువేలు రివెన్యూ బోర్డు మంజూరు

ఏలూరు అక్టోబరు 23 ఇక్కడ కలెక్టరు ఆఫీసుకు చేరిన వృత్తాంతము.

నర్సాపురము తాలూకా మొగలితుర్రు గ్రామస్థులు కొత్తకాయల తిప్పలో ఇల్లు కూలిపోయినందువల్ల జననష్టము అయినట్లు తెలుస్తూఉంది. 20 దాకా పశువులు చచ్చిపోయినవి. ఇంకా జనము చచ్చిపోయినట్లున్నూ తెలుస్తూ ఉంది.

నర్సాపురము తాలూకాలో గోదావరి నదిలో రెండు స్టీములాంచీలు మునిగిపోయినవి. అయితే అవి ఖాళీగా ఉన్నవి. జనులు లేరు.

ఏలూరులో సబ్‌జయిలున్నూ నర్సాపురములో సబ్ కలెక్టరు ఆఫీసున్నూ భీమవరములో తాలూకా ఆఫీసున్నూ చెట్లు పడిపోవడమువల్ల దబ్బతిన్నవి.

పశుమటి గోదావరిజిల్లా గాలివాన నష్టానికి 5000 రూపాయలు రెవన్యూ

2 వ పేజీ చూడుడు

స్టాలిన్ విషయమై ఊహాగానం

మరణించాడని, మరణావస్థలోవున్నాడనివార్తలు

(యునైటెడ్ ప్రెస్)

లండన్, అక్టోబరు 23: మార్షల్ స్టాలిన్‌విషయమై వాషింగ్టనుంచి ఆశ్చర్యకరమైన వార్తలు వస్తున్నవి. వీటిలో కొన్ని స్టాలిన్ చచ్చిపోయినాడనీ, ఇంకా కొన్ని చాలా జబ్బుగా వున్నాడనీ తెలియజేస్తున్నవి. యుద్ధసమయంలో తాను స్వీకరించిన అనేక ప్రత్యేకాధికారాలను మార్షల్ స్టాలిన్ సోవియట్ విదేశమంత్రి మొలటోవ్ పరం చేయాలని ఉద్దేశిస్తున్నట్లుకూడా కొన్నివార్తలవల్ల తెలుస్తున్నది.

ఈ వార్తలను గాని, బాల్కన్ రాజ్యాలనుంచి వస్తున్న వార్తలనుగాని నమ్మడానికి వీల్లేకపోతున్నది. ఇక్కడ సోవియట్ రాయబార కార్యాలయం గాని, విదేశాంగశాఖగాని ఈ వార్తలను గురించి వ్యాఖ్యానించు నిరాకరిస్తున్నవి; ఏదో జరుగబోతున్నట్లు రాజధానిలో బహు ఆసక్తిగా నిరీక్షిస్తున్నారు. విదేశీయులు పథ విషయం కావడానికి, అమెరికాలోని సోవియట్ రాయబారి వాషింగ్టన్ నుంచి లండన్‌కు, లండన్ నుంచి వాషింగ్టన్‌కు వెళ్లగానికీ,

స్టాలిన్ అధికారాల మార్పు ఏదైనా సంభంధంవున్నదేమో! స్టాలిన్ అనారోగ్యాన్ని గురించి గృహకమని వదంతులు అనేకం వినవస్తున్నవి. ఈ వదంతులను బలపరిచే సంఘటనలు చాలా కనిపిస్తూనేవున్నవి. ఇవి వరసగా చెప్పాలంటే.

(1) ఇటీవల మాస్కోనుంచి వస్తున్న వార్తలలో స్టాలిన్ పేరు బహు అరుదుగా కనపించడం (2) స్టాలిన్ అనారోగ్యం కారణంగా మూడ్నాలుగు సమావేశం చాలా రోజులు ఆలస్యంకావడం. సమావేశాలు తన రష్యన్ హాయకుడు (మొలటోవ్) బహు బలపడుతున్నట్లు కనిపించడం. (3) మార్షల్ యాక్ సంఘ సమావేశానికి రావలసిందని అమెరికా పంపిన ఆహ్వానాన్ని రష్యా ఇంకా అంగీకరించకపోవడం. ఇంతేకాక ఈ సమావేశం వాయిదా పడ్డవి. (4) మాస్కోనుంచి తగిన ఉత్తర్వులు రానందున లండనులో గ్రోమికో అనేక మిత్రరాజ్య వ్యవహారాలను వాయిదా వేయవలసిరావడం. (5) అనారోగ్యంగా వున్న మార్షల్ స్టాలిన్

2 పేజీ చూడుడు

ప్రకటన

సుమారు పదిసంవత్సరాలనుండి బెజవాడ కుసుమహరనాథ ఇంజనీరింగ్ కంపెనీ తరఫున నిజాము, ఆంధ్ర, అరవ, కేరళ, మైసూరు రాష్ట్రములలో ఆయిలు మిల్లులకు తృప్తికరముగా సర్వీసుచేసి మన్ననను పొందిన ఎస్. యల్. నరసింహారావుగారు (S. L. Narasimha Rao) 16-10-45-వ తేదీన ప్రిస్కో ఇంజనీర్స్ అండ్ ట్రేడర్స్ అను పేరుతో బెజవాడలో ఒక మిల్లు స్టోరును స్థాపన చేసి మిల్లు యజమానులందరి సహాయమును అర్థించుచున్నారు.

గంటల పంచాంగం

పార్థివ సం॥ ఆశ్వ॥ బ॥ పంచమి
1945 సం॥ అక్టో 25 గురువారం
సూ॥ పం॥ రా॥ 11-37 సూ॥ రా॥ 8-31
వర్జ్యం తె॥ 4-59 మొ॥
బ॥ షష్ఠి అక్టో 26 శుక్రవారం
సూ॥ మ॥ రా॥ 9-58 అర్ధరా॥ రా॥ 7-31 శే॥ వర్జ్యం ప॥ 6-4 కు॥

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ ఆశ్వ॥ బ॥ పంచమి
గురువారము

పరిశ్రమల అభివృద్ధి

ఆర్థిక వ్యాపార విషయములలో బ్రిటను అమెరికాలు ఒక సమాధానమునకు రాలేకపోయినందున, బ్రిటను నష్టపడుటము, ఇబ్బందిపడుటము సహజమే. కాని బ్రిటిషు సామ్రాజ్యమునకు చెందిన భారత దేశములాంటి దేశములు ఇరుకున పడుటము అనవసరము గానూ కన్పించక తప్పదు. కేవలము స్టర్లింగుకు కట్టుబడి ఉన్నందున, రాజకీయముగ అస్వతంత్ర దేశమగుటవలన ఈ దుర్గతి పట్టినది. బ్రిటను అమెరికానుండి ఆర్థిక వ్యాపార ప్రయోజనమును పొందుటకు తన సామ్రాజ్య దేశముల అవసరముల నుపయోగించుకొనునని బ్రిటిష్ చిత్తవృత్తి నెరిగినవారందరు గుర్తించిరి. అమెరికా బ్రిటిష్ అధీన దేశములందు తన వస్తువులకు విక్రయశాలల నేర్పరచుకొన వలెనన్న బ్రిటిష్‌వారి అనుమతిపొందవలసి యున్నది. బ్రిటన్ తన సామ్రాజ్యాభిమానమును వదులుకొన సిద్ధపడినగాని తామెట్టి సహాయమును చేయజాలమని అమెరికావారు పట్టుబట్టుటకు ఇదే కారణము. తిరిగి తన ఆధిక్యతను, ప్రపంచాధిపత్యమును సంపాదించుకొనవలెనన్న బ్రిటను తనకు గల ఈ ఒక్క అస్త్రమును విసర్జింపజాలదు. ఈ విషయమును ఎన్నికలకు పూర్వమె బెవిన్, ఇప్పటి విదేశాంగమంత్రి, స్పష్టము చేసియుండెను. వ్యాపార సంఘాధ్యక్షులు సర్ స్టాఫర్డ్ క్రిప్స్‌కూడ ఈ విషయమును పదేపదే వెల్లడించుచుండెను.

ఆర్థికముగ బ్రిటను పూర్తిగ చితికిపోయినది. అప్పులపాలైనది. మరొక శతాబ్దం వరకూ బ్రిటనుకు ఈ ఋణగ్రస్తస్థితి తొలగదు. కాని ఋణదాతలందరు, ఇప్పటికి బ్రిటను పెత్తనము క్రిందనె బానిసలుగఉన్నందున ఈ భాకీలు అంతగ బ్రిటన్‌ను బాధించక పోవచ్చును. ఇతరత్రా అప్పులుపుట్టుటకు అంతరాయము కలుగక పోవచ్చును. కాని కోట్లకొలది అప్పులుపెట్టిన భారత దేశము వంటి "స్టర్లింగ్ ఏరియా" దేశములు బ్రిటన్‌కంటె అధ్వాన్నపుస్థితిలో నున్నవి. అవసరమైన ఉత్పత్తి సాధనల సంపాదించుకొనలేవు. బ్రిటన్ సప్లయి చేయలేదు. సప్లయిచేయగల అమెరికానుండి కొనుక్కొనుటకు వీలు లేదు. స్టర్లింగ్ నిలవలుయావత్తూ ముడుపుకట్టినట్లున్నది. ఇది ఇలా ఉండగా, బ్రిటిష్ ప్రభుత్వము ఇటీవల సింహళ ప్రభుత్వమున కొక తాఖీదు పంపినది. "డాలరు ఏరియా"నుండి సరుకులను కొనరాదని ఆజ్ఞాపించినది.

ఇట్టివిధానమునె ఇంతస్పష్టముగ కాకున్నను, బ్రిటన్ భారత దేశము విషయమున అనుసరించుచున్నది. భారతదేశ పునర్నిర్మాణ కార్యక్రమము యావత్తూ బ్రిటిషు వారి ఇష్టాయిష్టములపై నాధారపడి యున్నది. భారతప్రభుత్వ సైనింగు సభ్యులు ఎన్ని పథకములు తయారు చేసినను, ఎన్ని కబుర్లు చెప్పినను, ఇండియా ప్రభుత్వం భారత పరిశ్రమల అభివృద్ధికి ఏమీతోడ్పడుటంలేదని పారిస్‌లో యల్. యన్. బిర్లాగారు తెలిపిన వినరములు వెల్లడిచేయుచున్నవి. భారతదేశములోని అన్ని పక్షములు ఏకగ్రీవముగ కోరుతూ ఉన్నను ప్రధాన కీలకపరిశ్రమల స్థాపనకు, అభివృద్ధికి ప్రభుత్వ మేమీ సహాయం చేయడంలేదని బిర్లాగారు ప్రకటించిరి. దేశమున జాతీయప్రభుత్వ మేర్పడ నిది భారతపరిశ్రమల అభివృద్ధి సాధ్యము గాదు. ఈ విషయమును అందరూ అంగీకరించిరి. కాని అట్టి ప్రభుత్వ స్థాపనకు బ్రిటను సుముఖముగ లేదు. ప్రస్తుతము బ్రిటనులో తయారవుతూ ఉన్న బ్రిటన్ భారత పడంబడికలో రాజకీయాంశముల కంటె ఆర్థిక, పారిశ్రామిక అంశములె ప్రధానముగ నుండవచ్చును.

బ్రెటన్‌వుడ్సులో గత సంవత్సరము జరిగిన ఆర్థిక పడంబడిక ఫలితముగ అంతర్జాతీయముగ ఆర్థికసహకారము లభ్యమగునని, తిరిగి మరొక సంగ్రామమునకు దారితీయగల ఆర్థిక, వ్యాపార పోటీలు ఉండవని తలంచిరి. బ్రెటనువుడ్సు ప్రతిపాదనల వ్యాఖ్యానించుచు అమెరికా ప్రభుత్వ సహాయకార్యదర్శి అకెసన్ సమష్టి ఆర్థిక భద్రతగాని లేక ఆర్థిక యుద్ధంగాని ఈ రెంటిలో ఏది వాంఛనీయమో ప్రపంచ దేశములు తేల్చుకొనవలసి యున్నవనిరి. అమెరికా బ్రెటనువుడ్సు సూచనల సంగీకరించినా, రెండవ మార్గమునె అనుసరించుచున్నట్లు స్పష్టమగుచున్నది. బ్రిటను విషయమున సందేహమునకు అసలు అవకాశమేలేదు.

అంతర్జాతీయ సహకారము వల్ల 1930 నాటి ఆర్థిక సంక్షోభమును నివారింపవచ్చునని డీన్ అకెసన్ సూచించియుండెను. కాని ప్రస్తుతం బ్రిటను అమెరికాల మధ్య జరుగుతూ ఉన్న సంప్రతింపుల గమనించిన ఇట్టి సహకారము సాధ్యమని తోచుటలేదు. యుద్ధకాలము నసాధ్యమైన అంతర్జాతీయ సహకారము శాంతికాలమున కూడా సాధ్యమగునని ఆశించినవారికి సంప్రతింపులు కనువిప్పు కాగలదు.

యుద్ధము ముగిసినది. యుద్ధ సమస్యలు తొలగినవి. కాని శాంతి ఏర్పడలేదు. శాంతి సమస్యలు తలెత్తినవి. ఇవి యుద్ధ సమస్యలకంటె క్లిష్టముగ నున్నవి. వీటిని పరిష్కరించుటకు భారత దేశమున జాతీయప్రభుత్వ మేర్పడుట, ప్రజాప్రతినిధులు అధికారమునకు వచ్చుట అత్యంతావశ్యకము భారత ప్రజాభిప్రాయమును తెలుసుకొనక భారతదేశం తరపున ఐక్యజాతుల ప్రణాళికను రాజప్రతినిధి ఆమోదించి వేయుట ముందున్న ప్రమాదములకు సూచనగ పరిగణింపవచ్చును.

బ్రిటను అమెరికాల సంప్రతింపులలో భారత స్టర్లింగు నిలవల ప్రస్తక్తి వచ్చినది. ఈ విషయంలో ఉభయ దేశాలూ, భారత ప్రజాప్రతినిధుల యభిప్రాయమును తెలుసుకొనక ఇట్టి తీర్మానమునకు రాకూడదు.

వరిపంట నాశనమైంది

(1-వ పేజీ తరువాయి)

బోర్డువారు మంజూరుచేసినట్లు తెలుస్తూ ఉంది.

ఏలూరు నర్సాపురములలో చేదజనులకు అన్నదానముచేసి ఏర్పాట్లు ప్రజానాయకులు చేస్తున్నారు.

ఈ జిల్లాలో షుమారు నాలుగులక్షల పాతికవేల ఎకరాలు వరి సాగుకిందఉన్నది. ఇందులో సగంపైగా అక్కుళ్లు పండిస్తారు. అక్కుళ్లు పైరు మొన్నమొన్ననే ఈనినది. ఇంకా కంకులు పాలుపోసుకోలేదు. ఈస్థితిలో తుఫాన్ రావడంవల్ల పంటలో డాబాపు నూటికి 25 నుండి 50 వరకూ నష్టపడవచ్చును అని జిల్లా వ్యవసాయశాఖవారు అంచనా వేసినారు.

బసంగిసైరుపండు కోతకుసిద్ధంగాఉంది. కొన్ని ప్రాంతాల కోతలైనవి. ఈచేలల్లో పంట దక్కవచ్చునంటున్నారు. మిగతా భూమిలో గింజ రాలిపోయినట్లు తెలుస్తున్నది.

ఏమైనా సహకటిఅంచనాలమీదపాతికభాగం తగ్గుతుందని చెప్పవచ్చును.

జిల్లా వ్యవసాయశాఖాధికారి ప్రకటన

తుఫాన్ రోజున మూడుపేరు వరిపరిశోధనఫారంలో ఉండిపోయిన జిల్లా వ్యవసాయశాఖాధికారి ఆయా ప్రాంతాల సంచారంచేసి ఏలూరుకు తిరిగి వచ్చినారు. అనాటి పరిస్థితులను సరించి ఆంధ్రపత్రిక విలేఖరికి వారీ విధంగా చెప్పినారు.

"తుఫాన్‌వల్ల జిల్లాలోని అరటితోటలు పూర్తిగా దెబ్బతిన్నవి. ఒక్క చెట్టుకూడా నిలవలేదు. పెరుకుపంటకు న్ను బాగా నష్టంవచ్చింది. దాదాపు పూర్తిగా దెబ్బతిన్నదనే చెప్పవచ్చును. పైరు అంతా నేలబడింది. గడలు విరిగిపోయినవి. బత్తాయి, నారింజచెట్లు పెళ్లగిలినవి.

నరసాపురం తాలూకాలో కొబ్బరితోటలకు విపరీతమైన నష్టం కలిగింది. కాయలు, పిందెలు యావత్తూ రాలిపోవడమేగాక చాలా చెట్లు విరిగిపడిపోయినవి. ఇంతే తుఫాన్‌నూ తట్టుకొని నిలచి ఉన్న చెట్లు మరి రెండేళ్ల వరకూ కాపుకు వచ్చే అవకాశంలేదు. నుట్టలు విరిగిపోయి మెన్నవలు చీలిపోయినందున ఆ చెట్లు తిరిగి కోలుకోవడానికి కనీసం రెండేళ్లు పట్టవచ్చును.

"కూరగాయలపైన్లు మెరకలు తిరిగి ఎందుకూ పనికిరాకుండా పోయినవి. త్వరలో కూరగాయలకు ఇబ్బంది ఏర్పడవచ్చును."

ఈ రాజధానిలో వరిపంట పరిశోధనలో అగ్రస్థానం వహించింది మూడుపేరు ఫారం. ఈ తుఫాన్‌వల్ల ఈ ఫారం పూర్తిగా దెబ్బతిని పోయింది. పైకప్పు పోయింది. ఫారంలోని అరటి పెరుకు పైన్లు నేలమట్టమయ్యాయి. అనేక కొత్త పరిశోధనలు చేసి సందర్భంలో నాటిన వరిమడులు పూర్తిగా ధ్వంసం అయిపోయినవి. ఈ పరిశోధనల కోసరం చేసిన ప్రయత్నం అంతా వ్యర్థమైనట్లే.

విద్యుద్దీపాలు మళ్లీ వెలుగుతూ ఉన్నాయి. పట్నంలో చాలాభాగాలకు విద్యుచ్ఛక్తి అందింది.

బస్సులు మళ్లీ నడుస్తున్నాయి.

తుఫాన్‌వల్ల నష్టపడినవారికి సహాయం చేయడం గురించి ఎవ్వరూ శ్రద్ధ వహిస్తున్నట్లు కన్పించదు.

అనకాపల్లిప్రాంతపు నష్టము నాల్గు లక్షలు

పట్టణము అంతా మొలలోత్రుసీట్లు

(స్వకీయ విలేఖరి)

అనకాపల్లి, అక్టోబరు 23: అనకాపల్లిలో శారదానదికిన్నీ తునిలో తాండవ నదికిన్నీ అక్టోబరు 18 న తేదినుంచి 22 వ తేదివరకున్నూ వరదలువచ్చి నదులలో నీరు మెట్టకు ఎక్కి మహోదంతోభయ అయింది. నరసీపట్నము —— యలమంచిలి —— అనకాపల్లి —— చోడవరము ప్రాంతాలలో నాలుగువేలవరకున్నూ ఇండ్లు కొట్టుకొనిపోయినవి. ఆస్తులకున్నూ పంటలకున్నూ పశువులకున్నూ అయిన నష్టము షుమారు నాల్గు లక్షలరూపాయలదాకా ఉంటుందని అంచనా వేయడమయింది.

ఉడ్ పేటలోనూ గాంధీ నగరములోనూ విజయరాజుపేటలోనూ లక్ష్మీదేవిపేటలోనూ యింతా యితర ప్రదేశాలలోనూ వీధులలో నీళ్లు పొలములోతున ఉన్నవి.

బాలీసుపైనులన్నీ నీళ్లలో మునిగిపోయినవి.

అనకాపల్లివర్తకులు, పెరుకు రాణీగారు ప్రేమసమాజమువారు కాంగ్రెసు ప్రచారకులు మున్సిపాలిటివారు గుహానుపిడిత పేదజనులకు అన్నదానము చేయించినారు.

ఇండ్లు పోయినవారికి గవర్నమెంటువారు సాయముచేయవలసి ఉంది.

అనకాపల్లి మైల్ మన్ ప్రకటనము

తూర్పుకోరాన అంచులో ప్రత్యేకముగా అనకాపల్లి తాలూకాయున్నూ అనకాపల్లిపట్టణమున్నూ గాలివానవల్ల శిథిలమైనవి అయింది. ఎన్నడూ కనివిని ఎరగని వానవల్ల శారదానది పొంగింది. అనేక పూళ్ళను ముంచివేసింది. వేలకొద్ది యిండ్లుకొట్టుకొనిపోయినవి. అనకాపల్లి మున్సిపల్ సరిహద్దులలో మూడు వందల యిండ్లు నడిపాలతో పూర్తిగా కొట్టుకొనిపోయినవి. సమీపానికి జిల్లా కలెక్టరు రావుబహదూరు యన్. జోగిరెడ్డిగారున్నూ డిప్యూటీ కలెక్టరు లిరుపతిగారున్నూ వచ్చి వర్తకులను ప్రోత్సాహపరిచి సహాయం పీడితుల నివారణ చర్యలన్ని ఏర్పాటుచేసినారు. ఇండ్లు పోయి అన్నాతురులయినవారికి హైస్కూలు ఆవరణములో అన్నదానము ఏర్పాటు చేసినారు. నీళ్లలో యింకా మునిగిపోయి ఉన్న ప్రదేశాలకు బారేలలో అన్నసుపంచివె ఏర్పాటున్నూ జరుగుతూఉంది.

కింద్రటి రెండురోజులలోనూ పదివేలమంది జనులకు అన్నదానము చేయడము అయింది. అన్నాతురులకు పెరుదురాణిగారున్నూ అన్నదానము ఏర్పాటు చేసినారు. పెరుకు సయిరుకున్నూ వరిపయిరుకున్నూ తీరని నష్టము ప్రాప్తించింది. సమయానుకూలముగా తోడుపడి సాయము చేసినందుకు జిల్లా కలెక్టరుగారి నీ రెడ్ క్రాస్ సొసయిటివారినీ మున్సిపల్ ఆఫీసు వారినీ అభినందిస్తున్నాను.

బెంగాల్లోలాగా కావచ్చు

చింతలపాటి వెంకట్రాజుగారు అయి ఫీమవరంనుంచి ఇలా తెలుపుతున్నారు: 20 సం॥లో యిటువంటి నష్టకష్టాలు రైతులు పడలేదు. ఉప్పు గాలివలన చేలు మాడిపోయినవి. మనుష్యుల ముఖాలు కూడా నల్లపడినవి. పిల్లల ఏడుపు వినలేము, కలిగిన నష్టాన్ని సర్కారు వెంటనే పరిశోధించి, ఇతర రాష్ట్రాలనుంచి ఏగోధుమలో దిగుమతిచేస్తే తప్ప బ్రతకటానికి వీలుండదు. బెంగాల్లోలాగా కావచ్చు, సర్కారు గుర్తించ గోరుతూన్నాను.

పైర్లన్నీ నీటిలోమునిగినవి

పెద్దకళ్లేపల్లిలో పెంకుటిల్లు మెందలు కొని పూరిగుడిసెవరకూ అన్నీనష్టమైనవి. చేదలు నిలువ నీడలేక అల్లాడుచున్నారు. పశునష్టం ఎక్కువగా జరిగింది. పైర్లన్నీ నీటిలో మునిగినవి. పైర్లనష్టం అంచనా యింకా తెలియదు. మిగతానష్టంకూడాపు 60 వేలు అని అనుకుంటున్నారు. అని వానపల్లి వెంకట హనుమంతరావుగారు వ్రాస్తున్నారు.

తిండి గుడ్డాలేదు

నర్సాపురం తాలూకా కాళీపట్నంలో నేలమట్టానికి 5 అడుగుల ఎత్తున సముద్రపు నీరువచ్చింది. గ్రామంలో చాలాభాగం ఇళ్లు పడిపోయినవి. తినడానికి తిండి కట్టడానికి గుడ్డా లేక ఎందరో అల్లాడుతూన్నారు. కాళీపట్నం జమీందారుగారు సహాయంచేస్తూన్నారు. అని సి. హెచ్. సూర్యనారాయణగారు వ్రాస్తున్నారు.

పిఠాపురం తాలూకా వుప్పెననిధి

పిఠాపురం తాలూకాలో సముద్రతీరం 6 గ్రామాలు మొన్న ఉప్పెనవల్ల నాశనమైనవి. ఆగ్రామస్థులకు తినడానికి తిండి కట్టుకోడానికి గుడ్డా, రేలదాదు కోటానికి గుడిసె లేక అల్లాడుతున్నారు. వీరి సహాయార్థం పిఠాపురం తాలూకావారు ఒకనిధిని ఏర్పాటుచేశారు. అందరూ సహాయం చేయాలని పైతాలూకా కాంగ్రెసుసంఘ కార్యదర్శి రావు వెంకట జగ్గారావుగారు తెలుపుతూన్నారు.

పైర్ల నష్టం

కృష్ణాపురంలో చెట్లు కూకటి వేళ్లతో సహా పెళ్ల గిలిపడినవి. ఇళ్లుపడినవి. సిద్ధంగాఉన్న బసంగిపైరుకు నష్టం. గ్రామానికి 40 వేలు నష్టం అని అనుకుంటున్నారు. అని కె. ఏ. వర్మగారు తెలుపుతున్నారు.

వరి యావత్తు నీటిలోనానుతోంది

తెనాలి తాలూకా వలివేరులో రెండు వస్త్రమరలు, గడ్డివాములు కూలినవి. మురుక్కాలువనీరూ వాననీరూ కలిసి వరదలై వచ్చింది. వరి యావత్తు నీటిలో నానుతుంది. అరటి, నిమ్మ, నారింజలోటలు సర్వనాశనమైనవి. ప్రతిరైతు ఏడుస్తున్నాడు. అని కొతాలక్ష్మీనారాయణ తెలుపుతున్నారు.

మూగాణి, పసుపుపంటలకు దెబ్బ

వల్లభాపురంలో 300 పూరిళ్లు పడిపోయినవి. 2 రు చనిపోయారు. మూగాణి, పసుపు పంటలకు దెబ్బ తగిలింది. కృష్ణలో 4 పడవలు మునిగిపోయినవి. మొత్తం నష్టం 10 వేల రూపాయలు అనుకుంటున్నారు.

రు పేల దాకా పంటలనష్టం

3 వేల దాకా తీసినష్టం, 800 ల బియ్యపుబస్తాలు కృష్ణలో మునిగినవి.

దివిసీమలో మూడుపక్కల కృష్ణానీ, నాలగవపక్క సముద్రమున్నూ సముద్రతీరంలోఉన్న ఎనుమలుంలంకి, ఎలిదేటి దిబ్బ, నాయనుంటు, ఏటిమొగ, గణపేశ్వరం, సాన్లగొంది, సంగమేశ్వరం నాలి ఈపకాలి, కమ్మవానిపాలెం, భావదేవరపల్లి, గుల్లపాలెం, చింతకోళ్ల, ఇరాలి, నక్కవానిదారి, పోతిమీడ, దండిపెరకల, హంసలదీవి మున్నగు గ్రామాల్లో సముద్రం పోటులవల్ల మూగానికి అపారమైన నష్టం కలిగింది. పశునష్టం ఎక్కువ. కృష్ణ జిల్లాలంకలలో నువ్వు, పొగాకు, అరటి, మిర్చి, కంది మొదలయిన పెట్టుపంటలన్నీ మొత్తం పలకుల రూపాయలదాకా నష్టం కలిగింది. బేవేల జీవాలు చనిపోయినవి. 800 బియ్యపు బస్తాలు కృష్ణలో మునిగినవి. అవనిగడ్డలో బోర్డు హైస్కూలు, సినిమాషాలూ పడిపోయినవి. కాంగ్రెసువారులు పూర్తి వివరాలు సేకరిస్తున్నారు.

అన్నదానము

నుడివాడ తాలూకా పెద పాలపర్రులో 250 పూరిళ్ళు కూలిపోయినవి. కమ్యూనిస్టులు, మొదలయినవారు 600 మంది ఆకలి బాధితులకు అన్నదానము ఏర్పాట్లు చేశారు.

చేలు చీపురుకట్టల్లా అయినవి

నిడుదవోలు, అక్టోబరు 20: కోతకు సిద్ధంగా ఉన్న బసంగి వరిచేలు గింజ రాలిపోయి చీపురు కట్టల్లాగా తయారైనవి. అక్కుళ్ల చేలు చిందర వందర అయినవి. కందిచేలు నేల కొరిగినవి. శింగవరంలో అరటితోటలు విరిగిపడ్డవి. గోపవరంలో నారింజలు పెద్దవి. పచ్చిమిరప చేలు పూర్తిగా పాడైనవి. రాకపోకలు బందు అయినవి.

పైరు నీట మునిగింది

బాపట్ల తాలూకా మురుకొండ వేంకటాపు పాలెం గ్రామంలో వరిపైరు ఈ 22 దాకా నీట మునిగింది. ఒక లక్ష నష్టం అని ఊహిస్తున్నారు.

శిస్తు రిమిషన్ ఇప్పించాలి

చేగొండి వెంకటరామదాసుగారు గొట్టిపట్లనుంచి ఇలా తెలుపుతున్నారు: తిమిలపాకు, చెరుకు, అరటి, కొబ్బరితోటలకు నష్టం అపారంగా కలిగింది. పశునష్టం జననష్టం కలిగింది. ఎందరికో ప్రమాదకరమైన గాయాలు తగిలినవి. గతమాసంలో అకాలవరదవల్ల లంకభూములోని బుడమ, కొర్ర మెక్కజొన్న, మొదలయిన పైరులన్నీ పూర్తిగా నశించినవి. కాస్త కాస్త మిగిలిన పైరులన్నీ ఈ తుఫానుతో రూపుమాసిపోయినవి. పూర్తిగా శిస్తు రిమిషన్ ఇప్పించాలి అని రైతులు కోరుకున్నారు.

చేలన్నీ పాడుపడ్డవి

నర్సాపురంతాలూకాలో బసంగి చేలన్నులు రాలిపోయినవి. అక్కుళ్లు, కృష్ణ కాటులచేలు నల్లబడినవి. తాడి, కొబ్బరి వగైరాతోటలు ధ్వంసం అయినవి. కొలుకు తీసుకున్న రైతులు 'పక్తా' ఇవ్వడం ఎలాగూ అని కళ్లంబడి నీళ్లు పెట్టుకుంటున్నారు. పన్నులకట్టడం కుటుంబ కర్చులకూ ఎల్లాగూ అని తహతహలాడుతున్నారు. ప్రజలు 18 వ ఎవ్వరూ భోజనం చేయలేదు అని యింగుకూరి సత్యనారాయణరాజు గారు తెలుపుతూన్నారు.

పైర్లు ధ్వంసమైనవి

రేలంగి, అక్టోబరు 21: నదులు, ఏర్లూ ఏకమైనవి. పూరిళ్లూ భవనములు నేల కూలినవి. వరి, కంది మొదలయిన పైరులు నామరూపాలులేకుండా పోయినవి. అరటి తోటలు ధ్వంసం అయినవి.

గుంటూరు ఫ్యాక్టరీల నష్టం

ఒకలక్షా ఇరవై అయిదువేలు

గుంటూరు, అక్టోబరు 24: గుంటూరు నల్లచెరువు కట్టకు గండ్లు పడి నీరు బయటకు వచ్చినందువల్ల ఆ ప్రాంతములో ఉన్న మద్ది సుదర్శనముగారి ఫ్యాక్టరికి చాలా నష్టము అయింది. 75 వేల రూపాయల వరకున్నూ నష్టము అయి ఉంటుందని అంచనా వేసినారు. ఈ ఫ్యాక్టరీ యేకాకుండా యింకా కొన్ని ఫ్యాక్టరీలున్నూ నష్టపడ్డవి. ఆయా ఫ్యాక్టరీలకు అయిన నష్టము యావత్తూ వేల రూపాయల దాకా ఉంటుందని అంచనా వేయడము అయింది.

మెడికల్ కాలేజికున్నూ గాలివాన దెబ్బతగిలింది. వేదజనము యిండ్లు లేక యిబ్బంది పడుతున్నారు. వీరికు అన్నదానము కన్యకాపరమేశ్వరి సత్రములో సాగుతూ ఉంది.

రవాణా సౌకర్యాలు కొంచెము నడక్కబడేసరికి గాలివానవల్ల కలిగిన దారుణమైన వర్తమానాలు వస్తూఉన్నవి. ప్రత్యేకముగా ఉత్తరాలు వ్రాయడానికి వీలులేని కారణముచేత సర్కారులలో ఉన్న స్కాటు కమీషనర్లున్నూ కర్నూలుజిల్లా స్కాటుకమీషనరున్నూ వారివారి మంత్రులతో జనులుదేరవచ్చి అధికారులతోకలిసి బాధితులవారణకు పూనుకోవలసిందని విజ్ఞప్తి చేస్తున్నాను. ఆయా బాధితులకు అన్నము పంచిపెట్టడము, వస్త్రాలు యివ్వడము, యిండ్లసామాన్లు మరియారాలు పరిష్కారం చేయడము మొదలైనవాటికు సర్కారు పెట్టవలెను. ఒంగోలు, గుంటూరు, పెదిలి పట్నము, ఏలూరు, కర్నూలు, పట్టణాలలో ఉన్న రోగులకు స్కాట్ ఆంబులెన్సు మాదిరిగా వారివారి సామర్థ్యాలతో సబ్బ స్థానిక ఆరోగ్యశాఖవారితోనూ వైద్యశాఖవారితోనూ చేరి పనిచేయు ప్రయత్నిస్తున్నాను అని మద్రాసు ప్రావిన్షియల్ స్కౌట్ ఆర్గనైజింగ్ కమీషనరు డి. యస్. రాజారావుగారు తెలియజేస్తున్నారు.

రామచంద్రపురం తాలూకా

శ్రీ నరసింహదేవర సత్యనారాయణగారిలా వ్రాస్తున్నారు:

రామచంద్రపురం తాలూకాలో 17, 18, 19 మూడురోజులూ గాలివాన తీవ్రంగాఉంది. నష్టం చాలా యెక్కువగా ఉన్నట్లు తెలుస్తున్నది. ఆలమూరు ప్రాంతంలో 200 ఎకరములు, వేమెడిపల్లి 500 ఎకరములు, చంగేరు, గంగవరం ప్రాంతంలో 300 ఎకరముల అరటితోటలు పూర్తిగా ధ్వంసమైనవి. ఇందువల్ల 10,000,000 రూపాయిల నష్టం కలిగింది.

ఇదే విధంగా పెరుకు తోటలకు విపరీతంగా నష్టం కలిగింది. ఇదమిత్థమని నష్టములు తేల్చుట కింకనూ అవకాశము లేదు. మార్గాలన్నీ కట్టుపడి పోయినవి.

ధాన్యపు పంటకు అపారనష్టం కలిగింది. రామచంద్రపురం తాలూకాలో సుమారు 40 వేల యెకరముల స్థిసంగి పంట కోతకు సిద్ధంగా వచ్చింది. గాలికి పర్షమునకు పంటంతా నేల పాలయినది. మూడు కసువుకూడా కుళ్లిపోతూఉన్నది. 50 వేల యకరములలో అక్కుళ్లుపారము ధాన్యము ఇప్పుడే చేలల్లో యీనుతూ పొట్టమీద ఉన్నాయి. గాలికి కసువులు విరిగి, పువ్వారములాలి, సస్యంయావత్తు నేలమీద వరిగియున్నది. సగం పంటయినా దక్కుతుందని తోచదు. లక్ష 70 వేల పల్లపుసాగులో 25 వేల యకరాలకుమాత్రం నష్టంవుండదు.

బరంపురంలో గొప్పవర్షం

పూనా, అక్టోబర్ 22: సోమవారం అక్టోబరు 22 తేదీని బరంపురంలో 8 అంగుళముల (16 దుక్కుల) వర్షంకురిసింది.

సహాయానికి విజ్ఞప్తి

(1 వ పేజీ తరువాయి)

వారు సప్లయిచేయించివలెననికూడా మనవి చేసితిమి, శిస్తులకు రిమిషను యిప్పించవలెననికూడా చెప్పితిమి.

తుఫానువల్ల బాధితులైన పేదజనులకు ఆకులు, పైల్లు సప్లయి చేయవలసినదిగా ఉత్తరువులను జారీచేసితినని అన్నారు. రైతుకి ఏదైనను విత్తనములు కావలెనని కలెక్టరుకు నరఖాస్తు చేసుకుంటే అట్టివారికి వ్యవసాయ శాఖవారు విత్తనాలు సప్లయి చేయవలసినదిగా వ్రాసియున్నాననికూడా కలెక్టరుగారు అన్నారు కనక, గుంటూరుజిల్లాలో తుఫానువల్ల ఎక్కడెక్కడ ఎవరెవరికి ఎంతనష్టము కలిగినదో సరియైన లెక్క వివరములను కాంగ్రెసు ప్రచారకులు తయారు చేయవలెనని యు అట్టివారికి ఎంతెంత సహాయం కావలెనో వివరంగా వ్రాసి గుంటూరుజిల్లా తుఫానుబాధిత ప్రజాసహాయ కమిటీకి, గుంటూరులోని బ్రాడీపేటలో దేశభక్తకొండా వెంకటప్పయ్యగారింటికి పంపవలసినదిగా మనవిచేయుచున్నాను.

గొల్లపూడి సీతారామశాస్త్రి

మార్షల్ స్టాలిన్

(1 వ పేజీ తరువాయి)

అమెరికా ప్రయాణాన్ని వాయిదా వేసుకోవడం.

మార్షల్ స్టాలిన్ స్థానాన్ని మార్షల్ యుకోవ్ ఆక్రమించుకోవచ్చునని వాషింగ్టన్‌లో వదంతి ప్రబలంగావున్నది.

"కేవలం విశ్రాంతి తీసుకొంటున్నాడు"

లండన్, అక్టోబరు 23: "మార్షల్ స్టాలిన్ ఆరోగ్యం మహా బాగావున్నది. ఆయన కేవలం విశ్రాంతిమాత్రమే తీసుకుంటున్నాడు" అని ఇక్కడి సోవియట్ రాయబారకార్యాలయం ప్రకటించింది. మార్షల్ స్టాలిన్ మరణించాడనీ, మరణిస్తున్నాడనీ, చాలా జబ్బుగా వున్నాడనే ప్రచారమవుతున్న మంతులపై ఇది సమాధానం.

సెంట్రల్ అసెంబ్లీ అభ్యర్థులు

చెన్నపురి, అక్టోబరు 24: మద్రాసు నగరానికి గుంటూరు నరసింహారావుగారి స్థానానికి శ్రీమతి అమ్ము స్వామినాథన్ గారినీ, నేలం పయోజక వర్గానికి రాధాబాయి సుబ్బరాయన్ గారి స్థానానికి నల్లింగర్ గోండర్ గారినీ కాంగ్రెసు నిలబెడతారు. వారు రేపు నామినేషన్లు దాఖలు చేస్తారు.

సంపాదకుడు ఆంధ్రపత్రిక సంపాదకుడు పి. బాల సుబ్రహ్మణ్యశాస్త్రిగారు సెంట్రల్ అసెంబ్లీకి నల్లగొండ నియోజక వర్గానికి ఇండిపెండెంటు అభ్యర్థి కొండా నామినేషను దాఖలుచేశారు.

వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి

శిస్తులరెమిషన్లు ఇప్పించాలి

కళా వెంకట్రావుగారి హెచ్చరిక

చెన్నపురి, అక్టోబరు 24: వంటనే ప్రభుత్వం తుఫాను ప్రాంతాల్లో జిల్లా 1 కి రెండుబిలకుల రూపాలు వినియోగించాలనీ, పంటల నష్టం గమనించి రెండో పంటకు ఉదారంగా నీరు వదలాలనీ శ్రీ కళా వెంకట్రావుగారు ప్రభుత్వానికి విన్నవిస్తున్నారు.

శ్రీ కళా వెంకట్రావుగారు జిల్లా ప్రకటన చేస్తున్నారు:—

పూనాలో ఉండగా తుఫాను వార్తల గూర్చి కొద్దికొద్దిగా వార్తలు పడుటం చూశాను. మద్రాసు వచ్చేసరికి ఇది బ్రహ్మాండమైన తుఫాను అని ఆశ్చర్యంగా వచ్చిన వార్తలవల్ల గ్రహించాను. దెబ్బతిన్న ప్రాంతంవాణ్ణిగా నేను అక్కడ ఎంత నష్టం వచ్చిందో ఊహించగలను. నేను వెంటనే బయలుదేరి ఈ ప్రాంతాల చూడబోతున్నాను. గాలివాన ఏమన్నా మిగిలిస్తే, ఊపిపోకరటం ఆకాస్తా లేకుండా చేసింది.

ఈ సందర్భంలో సహాయనిధికి అందరు విరివిగా విరాళాలు ఇవ్వాలని రాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులతో పాటు నేను గూడా విన్నవిస్తున్నాను.

1938 లో ఇటువంటి తుఫాను వచ్చినప్పుడు అప్పుడు రెవెన్యూ మంత్రిగా ఉన్న ప్రకాశంపంతులుగారు నీళ్లల్లోనూ బురదలోనూ నడిచి ఆ గ్రామాలన్నీ చూసి వెంటనే సహాయం చేయించారు. రెవెన్యూ రెమిషనులు ఇప్పించారు. ప్రజలు చేసే సహాయం పూర్తిగా బాధను నివారించలేదు. ఇల్లాంటి కార్యాలకు ప్రభుత్వమే మాలా చెయ్యగలదు. చెయ్యాలి. దెబ్బతిన్న ప్రతిజిల్లాకు రెండు లక్షల రూపాయలు వెంటనే ఇచ్చునిమిత్తం వినియోగించాలి. పంటలు ఎంత నష్టపోయాయో సరియైన లెక్కలు వైసీ ల్యాండు రెవెన్యూ రెమిషన్లు ఇప్పించాలి. ఈ ప్రాంతమంతా డెల్టాప్రాంతం. రెండోపంటకు తగినంతనీరు పి. డబ్ల్యు. డి. వారు ఇచ్చేట్టు ప్రభుత్వం ఉత్తర్వుచేసి ఈ దెబ్బనుంచి తట్టుకొనేట్టు చూడాలి. ఈ జిల్లానుంచి ధాన్యం బియ్యం పైజిల్లాలకు ఎగుమతి చెయ్యటానికి ప్రోగుచెయ్యరాదు. ధరలు కంట్రోలుచెయ్యాలి. తిండికి అల్లాడుతున్న కుటుంబాలకు వెంటనే గింజలు ఉచితంగా ఇప్పించి, అన్నదానం జరిపించి సహాయంచెయ్యాలి.

"ప్రభుత్వం తక్షణమే సహాయపడాలి"

తిరుమలరావు, పల్లంరాజుగార్ల విజ్ఞప్తి

కాకినాడ, అక్టోబరు 23: మొగలికంటి తిరుమలరావు, ఎం. పల్లంరాజుగారులు ఒక ప్రకటన ద్వారా ఇలా తెలియజేస్తున్నారు: "తూర్పుగోదావరి జిల్లాలో మూడింట రెండువంతులకు పైగా ఈ తుఫానువల్ల నష్టపడింది. వరిపంట నాశనమైంది. అనేకవేల టన

హంస చక్కదనము

సునిల్ స్నో

ఇది చర్మమును మృదువుగాను, మెరయునట్లును చేసి ఆకర్షణీయముగా నుంచును. దాని కమ్మనివాసన మీకు యెంతో యింపుగా నుంచును. ఈ స్నో మీ మొగమునకు రాసి, దానిఫలితమును అద్దములో చూచుకొనుడు.

బొంబే సోప్ ఫ్యాక్టరి,
(స్థాపితము 1904)
ఆఫీసు షో రూము
105, అబ్దుల్ రహమాన్ వీధి, బొంబాయి 3.

జయింపవలసిన క్రొత్త ప్రపంచాలు

విగాడిడ్డ మానవ సౌభ్యమునకుగాను క్రొత్త ప్రపంచాలను జయించే శక్తిగల అశ్వకుడు కావచ్చును. లేదా అశ్వరు కావచ్చును. అయితే అతడు రన జీవితములో గొప్ప పనులు చేయగలిగేటట్లు మీరు యిప్పుడే తగిన అవకాశములను కల్గించవలెను. ఏమైనప్పటికీ అతడు ఆధునిక పద్ధతుల్లో పొందగలిగే సౌకర్యాలన్నీ మీరు యేర్పరచవలెను. మాయెడ్యుకేషన్ పాలసీ గోకొంటే మీ బిడ్డ భవిష్యత్తు సుస్థిరపడుతుంది.

న్యూ ఏషియాటిక్ ఇన్‌స్యూరెన్సు కంపెనీ, లి॰
జీవితము, అగ్ని, నౌక, ప్రమాదము
హెడ్ ఆఫీసు:
జీవితం: న్యూయేషియాటిక్ బిల్డింగు
కనాట్ సర్కస్, న్యూ ఢిల్లీ.
జనరల్: 8, రాయల్ యెక్ష్ఛేంజ్ ప్లేస్
కలకత్తా.
మద్రాసు బ్రాంచి: 289, లింగిచెట్టిపేట్, జి. టి.
తిరుచునాపల్లి ఆఫీసు: వినాయకపురం, తెన్నూరు.
కాలికట్: హుజూర్ రోడు (పబ్లిక్ వర్కు)
బెజవాడ: గాంధీనగర్.



మనిషారిదేందేసి

ఇది ఎదుపు, తెలుపు, పసిమి, దుమపగల అందు ద్వారుంగు తీరుకు సందేహించు దుసుడ్వారులను ఉపయోగముగా ఉంచేదుడు. దీనా రు 1-12/-. ఆను పానమునకు తందిని అతడు దీనా 1 8 రు 0-12-0.

సవాసంజీవి మాత్రలు
ఇది నవజీవనం, కొరుకు, పెద్దలు, పిల్లలు రోగులు, స్త్రీలు మొదలు వారులును నిర్భయంగా వేసుకోదగినవి. 20 మాత్రల దీనా రు 1-8. పోస్టేజి ప్రత్యేకం.
పి. శి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదిక్ కెమిస్టులు, పెరిదేపి, నెల్లూరుజిల్లా.

గుంటూరు జిల్లా క్షామనివారణ నిధి

దేశభక్త కొండా వెంకటప్పయ్యగారి ప్రకటన

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, అక్టోబరు 21: గుంటూరు క్షామనివారణ నిన్నటిదినము మ్యూనిసిపలు కవున్సిలు హాలులో సమావేశమైనది. మ్యూనిసిపలు చెయిర్మను అనుటి జాలయ్యగారు యీ సభను సమావేశపరిచారు.

కమిటీ మెంబర్లు కానివారుకూడా కొందరు సభకువచ్చిరి. సభామందిరము క్రిక్కిరిసి యుండెను, పత్రికా ప్రతినిధులకు యీ మీటింగు విషయమై తెలియజేయలేదు. వారిని ఆహ్వానించనూ లేదు.

కలెక్టరుగారు సభకు వస్తామని నిన్న అంతవరకు అగవలసిన దనిన్నీ మ్యూనిసిపలు చెయిర్మనుకు చీటి పంపించారు. అప్పటికే ఆలస్యమైంది. అందువల్ల ఇక సభ ఆరంభించవలసినదని కమిటీ మెంబర్లు అన్నారు.

కమిటీ మెంబరు కాకపోయినప్పటికి కాంగ్రెసు నాయకులైన దేశభక్త కొండా వెంకటప్పయ్యపంతులుగారు సభకు దయచేయగా వారిని సన్మానించితి. జాలయ్యగారు వారికి కూర్చుండుటకు కుర్చీ యిచ్చారు.

కమిటీ మెంబర్లు అత్యధికసంఖ్యాకులు సభను ఆరంభించవలసినదని కోరుటవల్ల చర్చ ఆరంభింపబడెను. ఈ క్షామనివారణ నిధికి నిల్వ రూ. 29 వేలు మాత్రమే ఉన్నదని రావు బి॰ టి. జాలయ్యగారు ముందుగా ప్రసంగిస్తూ చెప్పారు.

కమిటీ మెంబరున్నూ గుంటూరున్యాయవాదులలో ప్రముఖులయిన సి. యస్. తల్పశాయిగారు మాట్లాడుచు సదరు మొత్తములోనుంచి రు 10,000 లను ప్రత్యేకించి తుపాను బాధిత ప్రజా సహాయార్థం వినియోగించ వలెనన్నారు. అట్టి ఖర్చును గూర్చిన లెక్క వివరములను వ్రాసి యిచ్చుట కొక సబు కమిటీని ఏర్పాటు చేయవలెనన్నారు. హాలులో హాజరైన మరొక పెద్ద మనిషి లేచి తుపాను బాధితుల సహాయార్థం రూ 20 వేలు ప్రత్యేకించ వలె నన్నాడు. ఈ సందర్భంలో కొండా వెంకటప్పయ్యగారు లేచి తుపాను బాధితుల సహాయార్థం యీ ద్రవ్యమును వినియోగించుటకు కలెక్టరు ఆక్షేపించవచ్చిన్నీ ఆవిషయమై కలెక్టరుగారితో ఆ నాటి ఉదయమే తాము మాట్లాడియుంటిమనిన్నీ తుపానుబాధితుల సహాయార్థమై అవసరమైన ద్రవ్యం వినియోగించగా అందులో ఏమైనా ద్రవ్యం మిగిలితే క్షామనివారణ కమిటీకి వాపసుచేయబడునన్నారు. మరికొంత అవసరమైతే అడిగితీసికొంటామని కూడా అన్నారు. చర్చ బాగా సాగుచున్న యీ సమయంలో గుంటూరు కలెక్టరైన ఖాన్ సాహెబ్ సుల్తాన్ మొహిద్దీను హుస్సేనుగారు వచ్చారు. రాగానే జాలయ్యగారి ప్రక్కను కూర్చున్నారు. కమిటీ మెంబర్లు కాని వారినందరిని హాలులోనుంచి వెళిలిపోవలసినదిగా చెప్పవలెనని కోరిరి.

అందువల్ల దేశభక్త కొండా వెంకటప్పయ్యపంతులు మన్నగువారు హాలులోనుంచి లేచిపోయి వసారాలో నిల్చున్నారు. అంతట ఒక బంట్రోతువచ్చి మెంబర్లు కానివారు వసారాలోకూడా నిల్చుండరాదని కలెక్టరుగారి ఉత్తరు సైనదని చెప్పెను.

అంతట వెంకటప్పయ్యగారు మ్యూనిసిపలు కవున్సిలు హాలులోకి వచ్చి కొంతవరకు చర్చలలో పాల్గొనుటకవకాశమిచ్చి అటుపిమ్మట వెళిలిపొమ్మనుట న్యాయము కాదన్నారు. మొహిద్దీనుసాహెబుగారు తామందుకు చింతించుచున్నామన్నారు. క్షామనివారణ కమిటీ మెంబర్ల సమావేశమే జరుపవలసినదిగా తాము జాలయ్యగారిని కోరియుంటిమన్నారు.

ఆ మాట మొట్టమొదటకే మాకు తెలియజేసినట్లయితే, అందుకు అధిక్షేపణార్థంగా మేము అప్పుడే వెళిలిపోయి యుండేవాళ్లమని వెంకటప్పయ్యగారు అన్నారు.

అటుపిమ్మట సభజరిగింది. తుపాను బాధితుల సహాయార్థం రూ 8,000 మాత్రం ప్రత్యేకింపబడెను. ఆ ద్రవ్యమును వినియోగించుటకొరకై ఒక కమిటీ ఏర్పాటు చేయబడెను. ఇందులో అధికారవర్గమే చేర్చబడెను. కమిటీ మెంబరైన తల్పశాయిగారున్నూ కమిటీ మెంబర్లున్నూ అందుకు అధిక్షేపించారు. మొత్తమీద తుపాను బాధితుల సహాయార్థం వినియోగించుటకు రూ 8,000 మాత్రమే ప్రత్యేకింపబడెను.

శ్రీ వెంకటప్పయ్యగారు యీ మీటింగును గూర్చి యీ క్రింద్రీతిగా తమ అభిప్రాయము ప్రకటించారు.

గుంటూరు క్షామనివారణ నిధి కమిటీ మీటింగు జరుగనున్నదని తెలిసి తుపాను బాధితులకు సహాయము చేయవలెనే విషయము ఆ మీటింగులో చర్చింపబడునని తెలిసిన్నుకూడా విజ్ఞప్తి పలహాలు యివ్వనిచ్చిన యెడల సలహాలు యివ్వవలెనే కోరికతో నేను ఆ సభకు హాజరైనాను. కలెక్టరుగారు వచ్చేవరకు మీటింగును ప్రారంభించవద్దని కలెక్టరుగారు శ్రీకే పంపించారని సభకు జల్లివపిమ్మట నాకు తెలిసింది. కొంతసేపు కలెక్టరుగారికోసం నిరీక్షించిన పిమ్మట మమ్ములను లోపలికి ఆహ్వానించి కూర్చోవలసినదిగా కుర్చీలు యిచ్చారు. మరునాటి ఉదయానికి సభ నాయిదా వేయవలెనని కూడా ఒకరుసూచించారు. కాని, కొందరు, ఘురానామనుష్యులందరూ సభకు విచ్చేసియుండుటవల్ల తుపాను బాధితుల సహాయార్థమైన ద్రవ్యవినియోగ విషయమును ఇప్పుడే నిర్ణయించవలెనని మిగిలినవారు అన్నారు.

అట్టి సహాయానికి రూ 10 వేలు ప్రత్యేకించి ఆ మొత్తములు ఖర్చుచేయుటకు ప్రముఖులు చేరిన కమిటీని ఏర్పాటు చేయవలెనని తల్పశాయిగారు అన్నారు. కాని సభలో కూర్చుండిన మరొక పెద్దమనిషి రూ 20 వేలు ప్రత్యేకించవలెనన్నారు.

అప్పుడు నేను లేచి తల్పశాయిగారు చెప్పిన ద్రవ్యమును మంజూరు చేయుటకు సందేహించుకన్నర లేదనియు అందులో అవసరమైన పైకం ఖర్చుచేయబడుననియు మిగిలిన నిల్వ మొత్తము వాపసు చేయడమగునని యు చెప్పారు. అందుకొరకై ఏర్పడు సబుకమిటీ ఖర్చు చేసిన మొత్తమునకు లెక్క వివరములను వ్రాసి జనరలు కమిటీకి నివేదించ గలదనియు అవసరమైతే, మరి కొంత మొత్తమును అడిగి తీసికొనవ మనుననియు చెప్పితి. నే నుదయం కలెక్టరుతో నేను మాట్లాడి యుంటిననియు, మంజూరు చేయుటకు కలెక్టరు సమ్మతి తెలియజేసినానని యు ద్రవ్యమును కొంత మంజూరు చేస్తూ సభలో తీర్మానిస్తే కలెక్టరు సంతోషిస్తాడనియు నేను అన్నాను.

ఇంతలో కలెక్టరు మెహిద్దీను బహాదూరు గారు వచ్చారు. ఆయన సమయానికి వచ్చారని నేనుసంతోషించాను. కలెక్టరుగారువచ్చి మ్యూనిసిపలు చెయిర్మనులను జాలయ్యగారిప్రక్కనే కూర్చున్నారు. మెంబర్లు కానివారిని వెళిలిపోవలసినదిగా చెప్పమన్నారు.

అప్పుడు నేను వసారాలోనికివెళ్లి పోయినాను. తర్వాత ఒక బంట్రోతువల్ల వసారాలో ఎవ్వరూ నిల్చుండరాదన్నారు.

అప్పుడు నేను లోపలికివెళ్లి యిలా అన్నాను.

తుపాను బాధితుల సహాయార్థంగా పని చేయవలెనని నేను ఇక్కడికి వచ్చాను. జాలయ్యగారు నాకు స్వాగతమిచ్చి హాలులో కూర్చుండుటకు కుర్చీ యిచ్చారు. కలెక్టరుగారి రాకకై కొంతసేపు ఆగిన పిమ్మట సభ ఆరంభమైనది. కొంత చర్చ సాగినది. ఈ సమయంలో మెంబర్లు కాని వారందరూ హాలులోనుంచి వెళ్లిపోవలెనని ఆజ్ఞాపించడం చాలా అక్రమం అని నేను అన్నాను.

అందుకు కలెక్టరుగారు జవాబు చెప్పుతూ అందుకు తాము చాలా చింతించుచున్నామనిన్నీ, కమిటీ మెంబర్లను మాత్రమే సమావేశ పరచవలసినదిగా జాలయ్యగారిని కోరియుంటిననియు చెప్పారు.

ఆవిషయం మాకు మొదటనే తెలియజేయడం బాగుండేది అని నేను అన్నాను. అలా తెలియచేయకుండా కొంత వరకు సభ చర్చలలో పాల్గొనుటకు మాకు అవకాశమొసంగి అటు పిమ్మట వెళిలి పోవలెనుట అమర్యాదగా నున్నదని కూడా అన్నాను. ఆ మాటలు అని నేను వారి చర్యలను అధిక్షేపిస్తూ ఇంటికి వచ్చాను.

(సం) కె. వెంకటప్పయ్యపంతులు

హరిజనయాత్రికులకు సౌకర్యాలు

తిరుపతి, అక్టోబరు 21: వారణాసి రఘునాథరెడ్డిగారి అధ్యక్షతను దేవస్థానం కమిటీ సమావేశం నిన్న జరిగింది. తిరుపతి కొండ బారిలోఉండే "మాలవానిగుండం" (జలపాతం)వరకూ పోయి అక్కడే స్నానాదికంచేసి అక్కణ్ణుంచి దేవదర్శనం చేసికొని తిరిగిరావడం, హరిజనులకు అమలులో ఉంది. అక్కడ పీకికి వసతి, సౌకర్యాలు కలిగించడానికిగాను జాపితా తయారు చేయమని కమిషనర్‌ను కోరుతూ తీర్మానించారు.

సానుభూతి

కీ॥ శే॥ వాగళ్ల కృష్ణయ్యగారి మృతికి సానుభూతిని తెనాలిలో ఈ 19 న జనాబ్ మొహమ్మద్ ఇస్మాయిల్ సాహెబ్‌గారి అధ్యక్షతను జరిగిన పట్టణ కాంగ్రెస్ కార్యకర్తల సభవారు తెలిపారు. గోవాపులో యువజన కాంగ్రెస్ వారు ఆగ్. పరసింహారావుగారి అధ్యక్షతను సమావేశమై తమ సంతాపాన్ని తెలుపుచ్చారు.

పెళ్లి

పేరాలలోని శ్రీ॥ఆకుపాతి సంకటేశ్వర్లకున్నూ చి॥ సౌ॥ అక్కాల వేంకటలక్ష్మి కున్నూ వివాహం జరిగింది.

చేనేత వస్త్ర ఎగుమతి రవాణా పర్మిట్లు

మద్రాసు, అక్టోబరు 23: నేన్నరాష్ట్ర చేనేత పారిశ్రామికుల సంఘ సంయుక్త కార్యదర్శి, శ్రీ కాశిన బసవరాజుగారు ఇలా వ్రాస్తున్నారు:

మద్రాసు చేనేత కళ్లుకుల రవాణా నిర్బంధపు టుత్తరువులను ఆంధ్ర రాష్ట్రములో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రములకు దిగుమతి కావలసిన ప్రత్యేక రకములు రవాణాగాక అమితమైన సరకు నిలిచిపోయి, అట్టి రకములనే తయారుచేయుచున్నకులు సరుకుల్యాగుటకు సరియగు చున్నవి. అట్టి రకములపై రవాణా నిర్బంధపు టుత్తరువులను సవరించ వలసినదని రాష్ట్రసంఘము తరపున రాయలవారగు రాష్ట్ర టెక్స్‌టయిల్ కమిషనరువారికి 25-9-45 తేదీన నివేదించి యుండెను. దానికి జవాబుగా మద్రాసురాష్ట్ర ప్రజలకు ఉపయోగముకా కాని ఆరింగాం పర్టింగు, లుంగీ" తలపాగాలు మొదలైన వాటికి (ఇప్పటికి నిలువయున్న మేరకు) రవాణా పర్మిట్లు మంజూరు చేయుదునని చెప్పియుండిరి. కాని కొందరు వర్తకులు ఇట్టిరకముల రవాణా పెర్మిట్లుకు దరఖాస్తులు చేసినప్పటికి పర్మిట్లు మంజూరు కాలేదని తెలియవచ్చుచున్నది.

ఈ సందర్భంలో నేన్నరాష్ట్ర చేనేత సంఘంవారు యీ తేదీకి నిల్వయున్న ఎగుమతి రకముల వస్త్రముల జాబితాలను సేకరించి కమిషనరు వారికి నివేదించి రవాణా పర్మిట్లను పొంద ప్రయత్నించ దలచుచున్నారు. కావున తమతమ వద్దను నిల్వయున్న చేనేత ఎగుమతి వస్త్రముల జాబితాలను రకమువారీగా గజములలో చూపి తమ డిక్లరేషనుతో రవాణా పెర్మిటు దరఖాస్తులతో సహా 5-11-1945 తేదీలోగా నేన్నరాష్ట్ర చేనేత పారిశ్రామికుల సంఘ కార్యాలయం (నిడుబ్రోలు)కు చేరునట్లుగా పంపగోరుచున్నాను.

నూలు రేషన్ కార్డులు

పేరాలపట్టణ చేనేత కాంగ్రెస్ కార్యదర్శి చేబ్రోలు సుబ్బారావుగారు ఇలా వ్రాస్తున్నారు:

"గుంటూరు జిల్లాలో ఇవివరలో పంపకంజేసిన నూలు రేషన్ కార్డులను రద్దుచేసి కొత్త కార్డులను యిచ్చుటకు ప్రయత్నములు జరుగుచున్నవి.

లోగడ కార్డులపై ఇచ్చిన నూలు కోటాలో సగముకోటామాత్రము యీ కొత్త కార్డులపై యివ్వమని జిల్లా టెక్స్‌టైల్ కంట్రోలు ఆఫీసరుగారు చెప్పినట్లుగా తెలియుచున్నందున యితర కృష్టులు చేతగాని పారిశ్రామికులు నిరుద్యోగులై వుండవలసివచ్చునని అలజడిగా వున్నది.

ఆఫీసరువారు పారిశ్రామికులను విచారించి, వారి కష్టసుఖములను తెలుసుకొని నూలు కోటాలను ఈనిలరీతిని నిర్ణయించి పారిశ్రామికుల ఇబ్బందులను తీర్చవలసిన దని విన్నవించుచున్నాను."

కాంగ్రెసు ప్రచారము

అయి భీమవరం

చింతలపాటి వెంకట్రాజుగారి అధ్యక్షతను ఈ 15 న సభ జరిగింది. ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సహాయ కార్యదర్శి మంతెన వెంకట్రాజుగారు రాజకీయాలను, ముందు జరుగనున్న కాంగ్రెస్ పరిషాలనా విధానాలను విపులంగా ఉపన్యసించారు.

తెనాలి

ఈ 16 న, కార్మిక కాంగ్రెస్ వారు ఊరేగింపు జరిపారు. నన్నపనేని వెంకట్రావుగారి అధ్యక్షతను సభ జరిగింది. నీలం రాఘవయ్యగారు పతాకోత్సవం చేశారు. షేక్ బహాబ్ సాహెబ్‌గారు సభను ప్రారంభించారు. ఇస్మాయిల్ సాహెబ్‌గారు మున్నగువారు కాంగ్రెస్ ఆదర్శాలను, రాజకీయ పరిస్థితులను, రానున్న ఎన్నికలనుగూర్చి ప్రబోధించారు.

జనాబ్ మహమ్మద్ ఇస్మాయిల్ గారి అధ్యక్షతను పట్టణకాంగ్రెస్ కార్యవర్గ సమావేశంజరిగింది. కాంగ్రెస్, ఎన్నికల ప్రచారం నిమిత్తం డివిజనల్ కార్యాలయాన్ని నడపడానికి 8 వేలు పోగుచేయడానికి తీర్మానించారు. జాతీయ సేవాదళ శిక్షణ కార్యాలయాన్ని స్థాపించడానికి తీర్మానించారు.

తోటనల్లూరు

యూనియన్ పార్కులో ఈ 20 న పౌరులు సమావేశమై కాంగ్రెసుసంఘాన్ని స్థాపించారు. శిరిపంక పుల్లానందంగారు అధ్యక్షులుగా, కె. నరసింహారావుగారు కార్యదర్శిగా, సి. హెచ్. సీతారామయ్యగారు కోశాధికారిగా కార్యవర్గం ఎన్నుకోబడింది. కాంగ్రెసు ఉద్యమాన్ని బలపరచాలని తీర్మానించారు.

అనంతపురంలో హృదయనాథ్ కుంజ్రూ

ఆహారవివరాల సేకరణ

అనంతపురం, అక్టోబరు 22: కేంద్ర ఆహారసంఘ సభ్యులును, స్టేట్ కౌన్సిలు సభ్యులనను ఆనరబుల్ హృదయనాథ కుంజ్రూగారు దేశములోని ఆహారపరిస్థితి గమనించుటకై సంచరించుచు నిన్న మధ్యాహ్నం ఇచ్చటికి వచ్చిరి. ప్రజాసాయకులను శ్రీ కల్లూరు సుబ్బరావుగారును, డివిన్యూ కో-ఆపరేటివు అధికారులను వారికి స్వాగతమిచ్చిరి. కె. ఎస్. రాఘవాచార్యులగారి ఇంటిలో నిడిదిచేసిరి. మధ్యాహ్నం ఈ జిల్లాలోని ఆహారధాన్య పరిస్థితిని గురించి అధికారులవల్లను, కో-ఆపరేటివ్ హోల్‌సేలు స్టోర్సు పరిపాలకుల వల్లను అనేక వివరములు తెలిసికొనిరి.

సాయంకాలం నేషనల్ హైస్కూలు ఎదుట బహిరంగసభ జరిగెను. శ్రీ రాఘవాచార్యులుగారు అధ్యక్షత వహించిరి.

ప్రభుత్వమువారు ప్రజల కోరికలను సకాలమునందు తీర్చుచక సమయము జారవిడుచుచు వచ్చిరనియు, నిన్నటి సమావేశావ్వానమువల్ల ప్రజలు గొప్ప మార్పులను ఆశించిరి గాని ముస్లింలీగువారి అనుచితమగు కోరికలవల్ల సమావేశము నిష్ఫలమై భగ్నమాయెననియు, వారు కోరినట్లు పాకిస్థాన్ను ప్రత్యేకించుట కంగీకరించుచో దేశము యొక్క శక్తి క్షీణించి దేశరక్షణకు భంగము వాటిల్లుననియు, కుంజ్రూగారు ఉపన్యసించిరి.

ప్రభుత్వములు తమతమ వలసరాజ్యములను వదలుకొన నిష్టపడకుండుట శోచనీయమనియు, ఇండియాకు స్వతంత్రమిచ్చి అనేక యుద్ధములకు కారణభూతములగు వలసరాజ్యముల వ్యవహారము లేకుండ చేసినగాని ప్రపంచశాంతికి మార్గము లేదనియు కూడ అనిరి.

నేటి ఉదయం కుంజ్రూగారు తాడిపత్రి మీదుగా మదరాసుకు వెళ్లిరి.

ఇండొనీసియా సమస్య

బళ్లారి, అక్టోబరు 20: పూనానుండి అనంతపురానికి వస్తూ పండితో హృదయనాథ కుంజ్రూగారు ఇక్కడికి వచ్చారు. వారు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, ఇండొనీసియా స్వాతంత్ర్య సమరాన్ని నిరోధించటానికి భారతసైనికుల్ని ఉపయోగించడం అక్రమం అన్యాయం అన్నారు. ఇంగ్లాండుకు వచ్చివారితో సానుభూతి ఉన్నా, ఇండొనీసియావారితో భారతీయులకు ఎక్కువ సామరస్యం ఉంది. వీరు ఇరుగుపొరుగు వాళ్లు. భారతీయ సైనికులు కూడా ఇందుకు ఇష్టపడడం లేదు. వీరి అభిప్రాయాన్ని కూడా మన్నించడం ధర్మం. అనీ వారు చెప్పారు.

చింతచెట్టు తగాదా నిందితునకు ఉరిశిక్ష

ఏలూరు, అక్టోబరు 19: తాడేపల్లిగూడెం శివారు కొత్తూరులో సంకు కొండయ్యకూ గోపిరెడ్డి, వెంకయ్యకూ ఇరుగుపొరుగు స్థలాలు ఉన్నవి. రెండు స్థలాలకూ సరిహద్దున చింతచెట్టు ఉన్నది. గత మే 25 కు రత్నాల కిందట వెంకయ్య కుమారుడు చింతకొమ్మ నరుకగా, కొండయ్య వెంకయ్యను తిట్టాడు. గ్రామాంతరాన ఉన్న వెంకయ్య మర్నాడు వచ్చి ఎందుకు తిట్టావో కనుక్కోడానికి కొండయ్య ఇంటి ముందుకువెళ్లి కేకవేశాడు. కొండయ్య హఠాత్తుగా బయటికివచ్చి వెంకయ్యను కత్తితో పొడిచాడు. ఆ తరువాత 2 రోజులకు వెంకయ్య చనిపోయాడు. కొండయ్య హత్యచేశాడు అని పోలీసుల కథ. తమ ఎందుకు తిట్టిందీ కనుక్కోవేందుకు వచ్చిన వెంకయ్య తనను కర్రతో కొట్టబోయాడనీ, ఆత్మసంరక్షణార్థం తాను వెంకయ్యను పొడిచాననీ కొండయ్యవాదన. ప. గో. జిల్లా సెషన్స్ జడ్జీగారు కొండయ్య వాదనను సమ్మక బుద్ధిపూర్వకంగానే హత్యచేసినట్లు అభిప్రాయపడినారు. కొండయ్యకు ఉరిశిక్ష విధించారు.

'ప్రజాశక్తి'పై పరువునష్టం కేసు

ఏలూరు, అక్టోబరు 22: కాంగ్రెస్ సేవకులు వీరమాచనేని వెంకటనారాయణగారు 11-7-45 వ తేదీ గల ప్రజాశక్తి పత్రికలో తమకు పరువునష్టం కలిగించే రీతిగా సంపాదకీయ వ్యాసాలు వ్రాసినందుకుగాను పై పత్రిక సంపాదకులు మద్దూరి చంద్రశేఖరరావు, ప్రింటర్ & పబ్లిషర్ కొట్రగడ్డ రాజగోపాలరావు గారలపైనా, 15-8-45 వ తేదీ ప్రజాశక్తిలో ఆలాంటి వ్యాసం వ్రాసిన సంపాదకుడు రాజేశ్వరరావుగారిపైనా, ప్రింటర్ & పబ్లిషరు, సంపాదకులపైనా ఐ. పి. సి. 500 సెక్షన్ కింద రెండు కేసులను ఏలూరు సబ్ డివిజనల్ మేజస్ట్రీటు కోర్టులో దాఖలు చేశారు.

నెల్లూరులో ఇద్దరికి ఉరిశిక్ష

1945 మేలో జరిగిన హత్యా విచారణ

నెల్లూరు, అక్టోబరు 20: నెల్లూరు సెషన్సు జడ్జి పి. ఎస్. రామస్వామి అయ్యరుగారు నిన్న, నల్లపనేని పెద్దవర్నయ్యపైనా, రావల చలమయ్యపైనా కేసు విచారించి ఇద్దరికీ ఉరిశిక్ష విధించారు.

ఈ ఉభయులపైనా పెట్టిన కేసు వివరాలు ఇవి:

బొవా చిన్న వెంకయ్యగారు ఈసంవత్సరం మే నెల 12-వ తేదీన నెల్లూరు నుంచి, నెల్లూరు తాలూకాలోని దక్షిణ అమలూరుగ్రామానికి బండిలో పోతూవుండగా మార్గమధ్యంలో నరుకూరు రోడ్డుగద్ద నల్లపనేని పెద్దవర్నయ్య, రావల చలమయ్య అనే ఇద్దరూ ఆయనకు ఎదురుపడ్డారనీ వెంకయ్యగారు వారిని చూసి బండినుంచి భూకి పరుగెత్తబోయి ఇటుకరాళ్లగుట్ట అడ్డం తగిలి కిందపడ్డారనీ, అంతట పెద్దవర్నయ్య గొడ్డలితోనూ, చలమయ్య బరిసెతోనూ నరసయ్యను నరికారనీ, నరసయ్యగారు అక్కడే ప్రాణం విడిచారనీ ప్రాసిక్యూషన్ వాదన.

క్రాన్‌తరపున కొండా రామచంద్రారెడ్డిగారు, ముద్దాయిల తరపున మద్రాసు అడ్వకేటు సి. రాజగోపాలాచారిగారు వాదించారు.

హైదరాబాదు

ఆంధ్రయువతీమండలి 11 వ వార్షికోత్సవం శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషానిలయంలో శ్రీమతి మాసుమా బేగం హుస్సేన్ అలీఖాన్‌గారి అధ్యక్షతకింద జరిగింది. శ్రీమతి లీలావతి నాయుడుగారు వీణాగానం చేశారు.

ఈ 17 న సికందరాబాదులో ఆంధ్ర బ్యాంకు శాఖ ప్రారంభం జరిగింది. గౌ. ది. బ. ఆరావము దయ్యంగారు ప్రారంభోత్సవం చేశారు.

నరసారావుపేటలో దోమా వెంకటస్వామి గుప్తగారు ఈ 10 న అష్టావధానం చేశారు. ఈ 18 న కనకయ్య గుప్తగారికి గౌరవార్థం అల్పాహారం విందుచేశారు. ఆర్యవైశ్య సంఘంవారు గుప్తగారిని సత్కరించారు.

"సామ్రాట్రులో దసరసండుగల్లోస్పోర్ట్స్ మన్ క్లబ్‌వారు నడిపిన బాడ్‌మింటన్ ఆటల్లో గెలుపొందినవారికి గుడివాడలో డా॥ వి. లక్ష్మీదాసుగారి అధ్యక్షతను బహుమతులు పంచిపెట్టబడినవి.

ప్రకటన

ఇందు మూలమున తెలియపరిచునదేమనగా 18-10-45 తేదీన సుమారువల్ల నరసరావుపేట స్టేషనులో రాత్రి 0½ గం॥ బండి నిలుపబడినప్పుడు, నాదగ్గర అంగడి యొక్క అకౌంటు బుక్కులు మూడు చీటీలు పట్టేసింగుఫైలు మూలు పోగొట్టుకొన్నాను. అవి కొరికి యిచ్చినవారికి బహుమతి రు 25/- ఇవ్వబడును. బుక్కులు ఫైలు పైన మా అడ్రసుయున్నది.

పి. వెంకోబరావు,
C/o పతంగి రమణారావు & సన్స్,
కర్నూలు.

నోటీసులు

పెనుకొండ డి॥ మునసబు కోర్టులో
O. P. No. 24/1945.

అర్జీదారు: సుబ్బమ్మ.
కౌంటరు అర్జీదార్లు: గంగులమ్మ-నడిపన్న.

పై O. P. లో అర్జీదారు తాలు, తన భర్త దేవాంగం అంజినప్పకు రావలసిన బాకీలు వసూలుచేసుకొనుటకు Succession Certificate కోర్టువారు తనకు యివ్వవలయు నని కోరుచూ, అర్జీ దాఖలు చేసుకొన్నది. అందులకు ఆక్షేపణ యేదైన యుండినయెడల వాటిని 29-10-1945 తేదీ పగలు 10 గంటలకు కోర్టువారికి తెలుపవలయు ననియు, లేనియెడల ఆపెకు సదరీ Certificate యివ్వడమగు ననియు, యిందు మూలకముగా తెల్పడమయినది.

పెనుకొండ 18-10-45 } కురుడి రంగారావు, అర్జీదారుతరాలి వకీలు.

పెనుకొండ డి॥ మునసబు కోర్టులో
O. P. No. 26/1945.

అర్జీదారు: బండారు అశ్వర్థమ్మ, వెంకటగారిపల్లి, పెనుకొండ తాలూకా.
కౌంటరు అర్జీదార్లు: (1) బండారు నారప్ప, (2) బండారు రామప్ప, వెంకటగారిపల్లి, పెనుకొండ తాలూకా.

అందరికి తెలియజేయడమేమనగా, తన భర్త పెద్దవెంకటప్పకేర 20-9-42 తేదీలు, అమ్మికేని లిఖితప్ప వ్రాయించి యుండు ప్రోనోటు బాకీ రాబట్టుకొనను, సక్సెషన్ సర్టిఫికేటు ఇప్పించవలెనని మనవి చేసుకొన్నది. ఆక్షేపణలు యున్నవారు 6-11-1945 తేదీలు పైకోర్టులో హాజరు కావలయు నని ఇందువల్ల తెలుపబడినది.

పెనుకొండ 20-10-45 } పి. టి. కృష్ణమాచార్యులు, అర్జీదారుతరాలి వకీలు.

ఫోటో కెమెరా

రు. 5-12-0 మాత్రమే.

ఏ యిబ్బంది లేకుండ చిక్కని ఫోటోలను తీసుకొనేటట్లు యీ కెమెరా ఖచితమైన డిజైనులో తయారుచేయబడినది. దీన్ని వాడటం చాల సులభం. కొద్ది ఖరీదులో యిది నిజముగా ఆకర్షణీయమైన కెమెరా. మీకు నచ్చకపోతే ఖరీదు వాపసుచేయబడును.

బాక్సు కెమెరా, ఫిలిం, కార్డులు, కెమికల్సు, వాడేవిధము అన్నిటితో రు. 5-12 ప్రత్యేకరకము రు. 7-4 హోల్డింగు రు. 15/- ప్యాకింగు పోస్టేజి రు 1/- సిలోన్, బేస్ పోస్టాఫీసులనుండి ఆర్డర్లకు పూర్తి మొత్తము అడ్వాన్సు పంపవలెను. 5 (2-30)

W. CHAND & CO.,
Bikrampura, (A. M.) Jullundur City.

తక్కువ ధరలు గొప్ప విలువ

స్టేన్సు

వేయించిన కాఫీగింజలు కాఫీ పొడుము స్వంముగా దీనిని తయారు చేసుకొనుటకి. దీనిని యిండియన్ టెర్రీస్ చేయించి సిద్ధపరిచినది.
కాఫీ మొత్తములు వేయించుటకు సరఫరా చేయబడును.

స్టేన్సు రెడ్ లేబుల్ పైకి ఉత్తమరకము కాఫీ. దానికి న్యాయముగా మీరు వెల్లించవలసిన దాని కంటె తక్కువ వెల్లించవచ్చును.

స్టేన్సు రెడ్ లేబుల్ పవిత్రమైన కాఫీ మంచి రుచి వాసన కలిగియుండును. జాగ్రతగా యేరిపగింజలను నిపుణులైనవారిచే వేయించబడి పొడిచేయబడును. మను వెంటనే వాటిని గాలిచొరకుండా ప్యాకింగు చేయుటవల్ల అవి మీ టేబిలుకు తాజాగా సిద్ధమగును.

స్టేన్సు రెడ్ లేబిల్ పవిత్రమైన కాఫీ
3, 7, 14, 20 పౌండు డబ్బాలలో దొరకును.
పౌర్ ఇండియా, కోయంబత్తూరునందు టి. స్టేన్సు అండ్ కో లిమిటెడ్‌వారి ప్రాపర్టీలు.

మదరాసు యేజంట్లు: మెసర్సు ఆమ్మగారు అండ్ కంపెనీ, కాకినాడ గార్డెన్ స్ట్రీట్, సెప్పాటులు. దోస్తు, తయదరావర్లి.

బందరోడం యేజంట్లు: శ్రీ ఎం. అల



తన సుపుత్రి జన్మించిన వెంటనే ఈ ఉపాధ్యాయుడు జనరల్ ఎష్యూరెన్స్ సొసైటీ వారిచే "మేరేజ్" (వివాహపు) ఇన్‌ష్యూరెన్స్ పాలిసీ తీసికొనియుండెను. బ్యాంకులో తాను నిలువజేసిన ధనములోనుండి ఏమియూ తీయకయే తన కుమార్తె వివాహము నాతడింత జయప్రదముగ జరుపగల్గుట కదియే కారణము.

మా ఏజంటు నిష్ప్రయోజకుడు కనుక మా ఏజంటు నిష్ప్రయోజకుడు యగునుము. నీకు అనుకూలమైన పద్ధతిని తన ప్రత్యేక జ్ఞానములోను, అవసరములోను ఆతడు నిర్ణయించగలడు.

సుప్రసిద్ధులైన శ్రీ సురాజ్‌మల్ నాగిమల్ కంపెనీవారి భాగస్థుల నిపుణహస్తములలో ఈ సొసైటీ నిర్వహింపబడుచున్నది. మా ఏజంట్లు సమర్థులై మంచి నడవడిక గల్గినవారై యున్నారు. కొన్ని ప్రదేశములలో ఏజంట్లుగా తరిఫీదు అగుటకు ఇంకను కొన్ని ఖాళీలున్నవి. మా ఆఫీసులలో దగ్గరగానున్నదానికి వ్రాసి వలయువారు వివరములు తెలసికొనవచ్చును.

"ది జనరల్"
అసూర్యాన్సు సొసైటి లిమిటెడ్
కలకత్తా ఆఫీసు: 8-9, కాలేజ్ స్క్వయర్.

ఎట్టి దగ్గు
అయినప్పటికి త్వరలో గుణము
తులసోల్ సమరసయుతముగా, రుచికరముగా తయారుచేయబడినది. ఏ దగ్గయినను, శ్వాసకోశమైనను, ఉబ్బసమైనను, గోరింత దగ్గయినను ఇది లక్షణము తగ్గించును.
శతాబ్దములనుండి దగ్గునకు ప్రత్యేక ఔషధముగా పరిగణింపబడుచున్న తులసి ఆకులరసము తులసోల్‌లో నున్నది.
ఎఫిడ్రిన్ హైడ్రోక్లోరైడ్ లేకుండ గూడ తులసోల్ రచయితచేయబడుచున్నది
తులసోల్
115 సి. సి. లలో దొరకును.
బి ఫ్లా లే బ రేటరీస్ మందులలో నొకటి.
సేల్స్ ఆఫీసు: 64, పటౌరియా ఘాట్ స్ట్రీట్, కలకత్తా.

మదరాసు ప్రెసిడెన్సీకి సోల్ డిస్ట్రిబ్యూటర్లు:—దాదా అండ్ కో., 86, నైనియప్పనాయక్ వీధి, పాడుబాయ్, మదరాసు.

డి. ఎం. ఎం. స్పెషల్ జవ్వాది వత్తులు
జవ్వాదివత్తులలో శ్రేష్ఠమైనవి (రిజిస్టర్డు)
ఆహ్లాదకరమైనవి - మంచి పరిమళయుతమైనవి
అంటువ్యాధులను రానీయవు
దేవాలయములు, మఠములు, చర్చీలలోని పూజలకు అవసరమైనవి. పడకగదులలోను, వింధులలోను, చావడిలోను భోగకరములైనవి. ఒకసారి వాడిన వీటి గుణము మీకే తెలియును. ఒక శేరు (24 తులా) రు. 12/- పోస్టేజి వేరు.
ఎం. ముద్దన్న అండ్ సన్సు,
పర్ ఫ్యూమర్సు 158, అవెన్యూరోడు, బెంగుళూరుసిటీ.
జాబులు యింగ్లీషులో వ్రాయుడు.
W. P. S. M. M. 1

భారతసేనలను పంపరాదు

ఇండొనీషియాగూర్చి కార్పొరేషను తీర్మానం

మదరాసు, అక్టోబరు 24: మదరాసు కార్పొరేషను ప్రత్యేక సభయందు ఇండొనీషియాకు భారతీయసేనలను పంపరాదని, వెంటనే రప్పించవలెనని కోరుచు తీర్మానించబడెను.

భారతీయులవలనే, స్వాతంత్ర్యం కొరకు పాటుబడుచున్న అనామియులతో మన భారతీయసేనలు యుద్ధంచేయుటను దేశాభిమాని లెవ్వరు మాచి సహింపలేరనియు, పాశ్చాత్యుల సామ్రాజ్యవాద కారణంనుండి తప్పించుకొన జూచుచున్న అనామీయులతో తమ భారతీయులు పోరాడుట భారతీయుల ఆత్మగౌరవమునకు విరుద్ధమనియు, జి. రాజమున్నారు కాట్టిగారు తీర్మానం ప్రతిపాదించుచు తెలిపిరి.

ఎ. ఆర్. వి. ఆచారిగారు బలపరచిరి.

హమీదుఖానుగారు తీర్మానం బలపరచుచు, ఇండియాలో కాంగ్రెసులీగు ఐకమత్యంతో నుండనిది ఇట్టి అభిప్రాయములు ప్రకటించి లాభం లేదనిరి.

కె. వెంకటస్వామినాయుడు, ఎం. ఎస్. సుబ్రహ్మణ్యయ్యరు, డా॥ యు. కృష్ణరావు, నంగల్వరాయనుగార్లు బలపరచిన పిమ్మట తీర్మానం అంగీకరించబడెను.

కార్పొరేషను సన్మానపత్రాలు ఎటువంటివారి కివ్వాలి అనేవిషయం నిర్ణయించుటకు ఒక ఉపసంఘాన్ని నియమించుటకు తీర్మానించబడెను.

ఇంకా రెండేండ్లవరకు రేషనింగు

ఆహారసలహాసంఘ తీర్మానం

మదరాసు, అక్టోబరు 24: 18 వ తేదీన అధ్యక్షులు సర్ ఎస్. వి. రామమూర్తిగారి అధ్యక్షతను జరిగిన రాష్ట్రీయ ఆహార సలహాసంఘం 18 వ సమావేశంగూర్చి ప్రభుత్వంవారు యిట్లు ప్రకటించుచున్నారు:—

బర్మాలోని బియ్యం కొంతకాలం మదరాసు రాష్ట్రానికిగూడా వచ్చేటట్లు చేయమని కొందరు సభ్యులు సూచించిరి. అట్టి యేర్పాటులు జరుగుచున్నవని అధ్యక్షులు తెలిపిరి. కాని బర్మాబియ్యం వచ్చినా, రాష్ట్రంలో కొరత కొద్దిగానే తీరుతుంది. రాష్ట్రానికి సరిపోయినంతే గాక, చేరువ ప్రాంతాలకు సప్లయి చేయగలంత సంపంపడించాలని ప్రభుత్వంవారు ఉద్దేశించిరి. ఇపుడు తలపెట్టిన ఇరిగేషను ప్రాజక్టుల వలన పదిపండ్రెండేండ్లలో ఆ ఉద్దేశం నెరవేరగలదని చెప్పిరి.

పేదజనుల సౌకర్యార్థమయి యింకా రెండేండ్లవరకు ఆహారపదార్థాల రేషనింగు కొనసాగాలని సభ్యులు అభిప్రాయపడిరి.

ఆహారపదార్థాలు సరసమయిన ధరలకు అమ్ముడుపోయే మార్కెటు సదుపాయములు లోపించుట, కోళ్ల పరిశ్రమ నభివృద్ధి చేయుచ, చక్కెరకొరత తీర్చుట మున్నగు విషయములగూర్చి చర్చింపబడెను.

వేరుశనగపిట్టు రవాణా

వ్యాపారస్తుల రాయబారం

మదరాసు, అక్టోబరు 23: శ్రీ ఆకివీడు రాయణ రెడ్డిగారు, మరికొందరు వ్యాపారస్తులు (కృష్ణజిల్లావారు 4 గురు) నేడు అడిషనలు డేవలపుమెంటు కార్యదర్శి వద్దకు రాయబారంవెళ్లి, ఎరువులకు పశువులకు ముఖ్యమగు వేరుశనగపిట్టు రవాణాకు స్పెషలు మార్కెటింగు ఆఫీసరులు జిల్లాలనుండి ఎగుమతికి అనుమతు లివ్వకున్నారనియు, వర్తకులు యితర జిల్లాలలో కొనియుంచిన దానికు తెచ్చుకొనుటకు అవకాశం లేకుండా వుందనియు, కొన్నచోట స్థానిక సప్లయి చాలదను కారణమున ఎగుమతి నిషేధించుచున్నారనియు, విశాఖపట్నం జిల్లానుండి నెడి పోయిన సరకు బందరుమీద తెచ్చుకుండికి అనుమతిస్తున్నారుగాని, కృష్ణ గుంటూరులందు వేలకొద్ది టన్నులసరకున్నా దక్షిణానికి తెచ్చుకోనీయలేదనియు, అందువల్ల చాలా నష్టం కల్గుచున్నదనియు, ప్రస్తుత కంట్రోలు నియమాలు కొందరికి మాత్రమే వ్యాపారం నుత్త యిచ్చుచున్నందున మార్పు వలెననియు, కోరుచు విన్నపము దాఖలు చేసిరి.

హిందూ ధర్మాదాయముల బోర్డు సవరణ

హిందూ ధర్మాదాయముల బోర్డు సవరణ చట్టమును నిరసించుచు గవర్నరుగారికి విన్నపము యీ దినున ప్రముఖులు పంపిరి. త్వరలో శాసనసభలు యేర్పాటు కావన్నది గనుక, సభలో చర్చించండి యీ సవరణ చేయవలసిన అగత్యం అనుపదనియు, దీన్ని అమలు జరిపే ఆలోచన వదలుకోమనియు, వారు సూచించిరి:—

బ్రిటిష్ ప్రభుత్వ మొదటిబడ్జెటు

అదనపులాభాల పన్ను తగ్గింపు

కొనుగోలు పన్ను రద్దు

లండను, అక్టోబరు 23: బ్రిటిషు కార్మిక ప్రభుత్వపు మొదటి బడ్జెటును కామన్సు సభలో కోశాంగశాఖామంత్రి డాక్టరు హ్యూగాల్టను ఈ రోజు ప్రవేశపెట్టెను.

ప్రపంచం అంతటిలో బ్రిటిషు ప్రజలు భరిస్తున్నంత పన్నుల భారాన్ని మరెవరికి ప్రజలు భరించడం లేదు. ఇంకా ఆరు నెలల వరకూ పీకకి పన్నులభారం తొలగే అవకాశం ఈ కొత్త బడ్జెటులో ఏదీలేదు.

1946 ఏప్రిలు నెలవంచీ ఆదాయపు పన్ను స్టాండర్డు రేటును పౌనకు షిల్లింగు చొప్పున తగ్గిస్తారు.

హ్యూగాల్టను ప్రతిపాదించిన బడ్జెటులోని మరికొన్ని వివరాలు:

సర్ టాక్సును ఎక్కువ చేయడం; ఆదాయపుపన్ను నెల్లించేవారి సహాయార్థం కొత్త యుద్ధానంతరం బుణాలను సృష్టించడం; అదనపు లాభాలపన్నును జనవరి 1 వ తేదీనుంచి నూటికి 60 వంతులకు తగ్గించడం.

ఆదాయపుపన్ను మార్పులవల్ల సాలీనా ప్రభుత్వదాయం 9 కోట్ల పౌనులు తగ్గుతుందనీ, పన్నులభారం తెగ్గడంతో ఉత్పత్తి యెక్కువవుతుందని తాను ఆశిస్తున్నానని బ్రిటిషుకోశాంగశాఖామంత్రి అన్నాడు అనేక వస్తువులపై కొనుగోలు పన్ను పూర్తిగా రద్దవుతుందని కూడా హ్యూగాల్టన్ స్పష్టపరిచాడు. ఒక్క ఆహార పదార్థాలను తప్ప మిగతా అన్ని వస్తువులపైనా కొనుగోలు పన్ను ఇప్పుడు పేస్తున్నారు. స్టవ్‌లు, మీటర్లు, రేడియోటర్లు మిగత గృహోపకరణాలు, వంటసామగ్రిపై ఇక పన్ను వుండదు. ఇది వరలో టిట్టిపై నూటికి 33 1/3 వంతులు పన్ను వుండేది.

పన్నుల భారాన్ని తగ్గించడంలో, తాను బహు నింపాదిగా ముందడుగు వేయవలసి వస్తున్నదనీ, ఇందుకు కారణం ఇన్‌ఫ్లేషన్ ఏర్పడుతుందేమో ననే భయమే ననీ డాల్టన్ తెలియజేశాడు. వచ్చే ఏప్రిల్ మాసంనాటికి పరిస్థితి విశదపడుతుందనీ, అప్పుడు మరికొన్ని పన్నులు తొలగవచ్చునని అన్నాడు.

రాయిటర్ ఏజెన్సీ సిటీ [లండన్] ఎడిటర్ ఇలా వ్రాస్తున్నాడు.

కొత్త బడ్జెట్ ప్రతిపాదనలలో అందరు మామూలుగా అనుకున్నదానికంటే ఎక్కువగానే యుండుమాపు కనబడుచున్నది.

అదనపు లాభాల పన్ను తగ్గింపువల్ల పరిశ్రమదార్ల పరిస్థితి ఆదాయపుపన్ను తగ్గింపువల్ల వేతనలు పుచ్చుకొనేవారి పరిస్థితి సుఖపడుతావచ్చు."

గౌ॥ సర్ ఎన్. గోపాలస్వామయ్యంగారు, డి. బ., కె. ఎస్. రామస్వామి శాస్త్రి, టి. ఆర్. వెంకట్రామశాస్త్రి, సర్ వేపా రామేశం, సర్ అల్లాడి కృష్ణస్వామి, వి. వి. శ్రీనివాసయ్యంగారు, డి. బ., వి మానిలామణిపిళ్లై, డి. బ., వి. భావ్యం అయ్యంగారు, స్వామి వెంకటాచలం శెట్టి, డా॥ అలగప్పశెట్టి, గౌ॥ వి. శ్రీనివాస శాస్త్రి, కె. శ్రీనివాసను, కె. బాల సుబ్రహ్మణ్యం అయ్యరు, ఎం. రాధాకృష్ణపిళ్లై, టి. టి. కృష్ణమాచారిగార్లు.

ఆగస్టు ప్రతికూలురపై చర్య

ఆగస్టు తీర్మానాన్ని తూలనాడి, దానికి ప్రతికూలంగా ప్రవర్తించిన కాంగ్రెసు సభ్యులపరిపై చర్యగైకొనవలెనని తెమిళనాడు కాంగ్రెసు సంఘమును కోరుచు, అట్టివారి జాబితా తయారు చేయుటకు ఒక ఉపసంఘం, నిన్న మహాజన సభామందిరంలో జరిగిన బహిరంగ సభయందు, నియమించబడెను. సభకు సిటీ నేమనలిస్టు యుంతు ఫెడరేషను ఉపాధ్యక్షులను సంపంగారు అధ్యక్షత వహించిరి.

ప్రతిఘర్షాకు ఒక కాంగ్రెసు ప్రచారకుని జీతంపై నియమించాలని తీర్మానించబడెను.

ఫిల్ములకు భద్రమైన యిల్లు

ఫిల్ములు, సెలులాయిడు సరకు, సులభంగా నిప్పంటుకునేవి దాచుకొనేందుకు భద్రమయిన యిల్లు కట్టించి అద్దెకు కివ్వాలని కాంట్రాక్టేరును మేయరుకి సి. ఇండియా ఫిల్ము చేంబరువారు సూచించిరి. ఫిల్ములు కనీసం ఏడేండ్లవరకు కుండాలనియు, యిపుడు వాటిని దాచే భవనాలకు లైసెన్సులు సులభంగా దొరుకుటలేదనియు, కాంట్రాక్టేరు వారే అనుకున్నట్లు భవనం కట్టించి యిస్తే, వారికి లాభకరంగా నుండుననియు, చేంబరు సూచించెను.

కర్నూలు జిల్లా కాంగ్రెసు కమిటీ

నవంబరు 1 తేదీన సమావేశము

కర్నూలు జిల్లా కాంగ్రెసు కమిటీ సభ నవంబరు 1 తేదీ మధ్యాహ్నము, తత్కార్యనిర్వాహకవర్గసభ అక్టోబరు 31 తేదీ మధ్యాహ్నము సంధ్యాలలో జరుగునని కర్నూలుజిల్లా కాంగ్రెసు కమిటీ కార్యదర్శి నంధ్యాలనుండి మాకు తంతివార్త నంపుచున్నారు.

బ్రాధెల్సు ఆక్టుకింద 3 నెలలు కఠినశిక్ష

తెనాలి, అక్టోబరు 21: కొంతమంది అనామాహితులను నేర్చి తెనాలిలో వ్యభిచార గృహం నడుపుచున్నదని బ్రాధెల్సు ఆక్టు క్రింద దాదరిపిన్నమ్మ అనే ఆమెపై పోలీసువారు పెట్టిన కేసు నాడిప్యూటీ కలెక్టరుగారు విచారించి ఆమెకు 3 నెలలు కఠినశిక్ష విధించారు.

మదరాసు రేడియో

అక్టోబరు 26 శుక్రవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30 సా॥ 7-15 సి. సుబ్రహ్మణ్యాపిళ్లై (ఫిడేలు) మ॥ 1-0 మహిళా మండలి. మ॥ 2-10; రా॥ 9-55 మధుర టి. వెంకటేశన్. మ॥2-30 సా॥ 5-0 మంగళంమూర్తి. సా॥ 5-30; రా॥ 8-30 జే. సుబ్బులక్ష్మి (వీణ) సా॥ 7-0 గీతావళి - ఘంటసాల వెంకటేశ్వరరావు. రా॥ 8-0 వైదంత (తెలుగునాటిక) (శ్రీ నాన్న)

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5; సా॥ 7-30 తెలుగులో వార్తలు. సా॥ 7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం. రా॥ 9-40 మార్కండేయ చరిత్రం - శ్రీ పి. ప్రభుదాస్‌చే తెలుగులో హరికథ.

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0 జి. అంబుజవల్లి. సా॥ 6-0; రా॥ 8-0 ఎస్. ఆర్. గోవిందస్వామిపిళ్లై సోదరులు (నాగస్వరం) రా॥8-45 కే. ఆర్. తంగవేలు. రా॥ 10-0 ఏ. ఐ. ఆర్. విద్వాంసులు.

మదరాసు ధరలు

మదరాసు, అక్టోబరు 24:

వేరుశెనగ: (531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తా గిద్దలూరు) క్రొత్తరకం మెషినపట్టు డిలివరీ నవంబరు 76-0-0 76 8-0 వేరుశెనగనూనె (ఇంగ్లీషు కాంది 500 పౌను గంది) 1-కి. చెక్కు రకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ (సీల్‌టాక్సుతో సహా) రు.164-0-0 165-0-0 కొబ్బరికాయలు (ఏలేశ్వరకం) 1100-కి 130-0-0 150-0-0, కొండోరకం కొరదాచేరి 95-0-0: 105-0-0 : ఆముదము (మిల్ డిలివరీ). ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాంది 500 పౌనులుగంది 195-0-0 రత్నకార: కాన్పురు 51-11-3. 52-5 9

బంగారు: వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు నవరను 1-కి (బిల్లరదర) 52 6-0 పెట్రా బంగారు తులం 77 10-0. వీసువెండి తులము 100-కి (కెడి) 134 2-0 తులం వెండి 1-కి 1-6-0.

నూలుదరలు

మదురమిల్సు:— 20 నెం. బూడిదరంగు (10 పౌ) రూ. 11-9-0. 40 నెం. బూడిదరంగు (10 పౌ) 17-14-0. 60 నెం. బూడిదరంగు (5 పౌ) 19-0-0. 80 నెం. బూడిదరంగు (5పౌ) 25-0-0. కోయంబత్తూరు మిల్సు:- నెం. 20½ కంబోడియా (10 పౌ) 12-4-6 40 నెం. కామధేను (10 పౌ) 17-14-0. 40 నెం. ఇతరరకాలు (10పౌ) 17-14-0. 60 నెం. కొత్తరి మొదటిరకం (5 పౌ) 19-0-0. 60 నెం. కొల్సన్ (5 పౌ) 19-0-0. 80 నెం. ఇతరరకాలు (5 పౌ) 25-0-0. 100 నెం. ఇతరరకాలు (5 పౌ.) రూ. 32-8-0

లండన్ వెండి మార్కెటు

లండన్, అక్టోబరు 23:

వెండి వ్యాపారం మందంగా నుండెనా అతి స్వల్ప వ్యాపారం జరిగెను.

	విన్నటిధర	నేటిధర
హాజరు	44	44
వాయిదా	44	44

బంగారు

మన్నికమైన బంగారుకడ్డీలు పౌను 1-కి

హాజరు	పౌ. 8-12-3
వాయిదా	పౌ 8-12-3

లండన్ వేరుశెనగ మార్కెటు

లండన్, అక్టోబరు 23:

వేరుశెనగలు కొలంబోలో పట్టు ఇండియా మార్పు పశ్చిమకోస్తా నిదుదు అమ్ము 1 కి 60/120 షిల్లింగు దినాలు

	విన్నటిధర	నేటిధర
	పౌ 34 5-0.	34-5 0-
. 90/150 రోజులు	పౌ 33-15 0.	33 15 0
.. 120/180 రోజు	--32-15-0.	32-15-0

న్యూయార్కు చూదిమార్కెటు

న్యూయార్కు, అక్టోబరు 22

న్యూయార్కు దూది, దినంబరు	23 61 / 23 61
జనవరి	23 68 / 23 68
మార్చి	23 73 / 23 73
మే	23.75 / 23 75
జూలై	23 58 / 23.59
అక్టోబరు	23.14 / 23 15
దినంబరు	23.09 / 23.11
జనవరి	23.05, 23 05
మార్చి	22 98 22 99.
మిడ్లింగ్ హాజరు	24.09
దినంబరు (గరిష్టధర)	23 77
(కనిష్టధర)	23.00

డిశంబరు వాయిదాధరలు

నేటి ప్రారంభం వెల	23 76
నేటి ముగింపు వెల	23 67



ఫోటో కెమెరా
రు. 5-12 మాత్రమే
5 యిబ్బందిలేకుండా. బొక్కలి ఫోటోలు తీసుకొనేటట్లు లిటా కెమెరా ఖరీదైన డిజైనులో తయారు చేయబడినది. దీన్ని వాడటం చాల సులభం. కొద్ది ఖరీదులో యిది నిజముగా ఆకర్షణీయమైన కెమెరా. మీకు నచ్చకపోతే ఖరీదు వాపసు చేయబడును.
బాక్సుకెమెరా, ఫిలిం, కార్డులు, కెమికల్సు, ఫ్రాడేవిధం అన్నిటితో రు. 5-12 ప్రత్యేకరకము రు. 7-4
ఫోల్డింగు రు. 15/- ప్యాకింగు పోస్టేజి రు. 1/- జాబులు ఇంగ్లీషులో వ్రాయవలెను.
Imperial Chamber of Science,
A. P. P. B. 61, LAHORE. A (2-29)

అగ్రికల్చరల్ అండ్ యిండస్ట్రియల్ వర్క్సు,
కాకా వెంటు స్ట్రీట్, బెజవాడ.
ఆయిల్ మిల్లు యజమానులకు విన్నవించునది ఏమనగా, మిక్కిలి సరసమైన ధరలలో మంచి నిపుణులు పరిశీలనక్రింద యిప్పుడు మార్దన అన్నిరకముల యెక్సుపెల్లర్ స్పేరులు నెల్లింపు పరులు చేయబడును. చార్జీలను గ్రాసీకము గానుడు. వెంటనే డెలివరీలు చేయబడును.

"టీ కప్పులో మన్మథుడు"
"ఇది సామాన్యమైన పడకలాగం,—మారటి తెండు రోజుల్లో అర్థమౌతుంది."
"ఇంకా తిరిగితో యింత పరిమాణం 'టీ' మెచ్చకూ తాగి మెదుగవు. మంచి ఖరీదైన 'టీ'మై వుండాలి."
"ధన్యవాదాలు. పెళ్లయిందు వో కప్పు 'టీ' తీసుకుని వెళ్ళండి."
"ఇదండి, మా అమ్మాయిని పిలుస్తాను,—ఆ కేటులో కెలుకుండి. మూడాలు, నా భార్య వో ఆనవమ్మ టిపిం పి మా అమ్మాయే యింటి వ్యవహారాలు చూస్తూవుంది."
"అది విక్టర్స్ హిమాలయన్ బ్లెండ్— విజంలోయిది బొండ్ ధరలో లాగా ఉత్తమమైన 'టీ'."
"అలాగా—మంచిసంగతి చెప్పావు. మేము కరకరాల 'టీ'ల స్థానం మెరోరుల్సు తగలేస్తూనేవుంటాం— ఇదా మా వంటవాడు తెచ్చిన మా భార్య కప్పు 'టీ' యిచ్చి మెచ్చుకుంటే!"
"కొన్నాళ్ళక్రితమవాత! పాపాత్రి, దీనుడైన యీ బ్రహ్మచారిమీద కొన్ని కడుకలని నన్ను పెళ్ళిచేసుకుందూ!"
"ఏమిటి; యేమ వ్రాస్తి, కట్టిపెట్టి క్షణాలు వాళ్ళకోసం ఎన్ని ఆలోచనలు క్షణాలు గడిపితి వేదిని.— నేను అర్థమైనదైన కాస్త కాలాలు నీకు వాడిస్తూనుంటాను."
Flowery Orange Pekoe
లిప్టన్స్
శ్రేష్ఠమైన
హిమాలయన్ బ్లెండ్
డార్జిలింగ్ టీ
LTE 44 TC

ఆహారము, జీర్ణశక్తి
సిండిపదార్థములు జీర్ణమగుటకు కావలసిన అమ్లములు ప్రకృతియే పంచిపెట్టును.
ప్రకృతి ప్రసాదించకపోయిన మీ ఆహారములు జీర్ణముచేయుటకు బెంగాల్ ఇమ్యూనిటీవారి బై-డయస్టేస్ ఉన్నది.
బై-డయస్టేస్
BI-DIASTASE
కేవలము తరుమూలికల నుంచి తయారు చేయబడినది.
ఆహారపదార్థము జీర్ణమగుట కనువుగ ద్రవరూపమునకు దింపును. అజీర్ణము, మందాగ్ని, వాయుగోగము, అధికామ్లసిత్తము, గుండెలలో మంట మొదలగువాటిని నివారించును.
బెంగాల్ యిమ్యూనిటీ కంపెనీ లిమిటెడ్, కలకత్తా.

సరకు మంచిదని మోసపోకుడు (Registered)
చిత్రకోట ఉబ్బసమందు
కారణ పొర్లదు (19-11-45) నాకు బహుమానము తీసుకుంటే రయంకరమైన ఉబ్బసరోగము పూర్తిగా నయమవుతుంది. జాబులు యింగ్లీషులో వ్రాయండి.
SHUBH CHINTAK KARYALAYA,
Chitrakot (Banda) U. P.

ఆర్టు పిక్చర్లు
సర్వోత్తమవి. అందమైనవి. పవిత్ర పోజులలో నుంచదగిన బొమ్మలను తీసిన ఫోటోలు. 1 డజను కార్డులు రు 3/ పోస్టేజి 8 ఆణాలు. ప్రతి ఆర్డరుతో ఒక 1945 యింపెరియల్ కాలెండరు ఉచితముగా పంపబడును.
6 (2-102)
GARG BOOK DEPOT.
(A P) ANARKALI, LAHORE.

కావలెను
కావలసిన సైజుతో నున్న స్టాంపర్డు సిగరెట్లు అమ్మడానికి ప్రతిగ్రామము, నగరము, పట్టణములోను మంచిషరతులమీద యేజంట్లు కావలెను.
FEDERAL CIGARETTE Co,
No- 330, LAHORE.



Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T. Madras.